ప్రజాశక్తి
మంగళవారం 26 ఆగష్టు 2025 8 పేజీలు

ప్రకాశం బాపట్ల

మాట్లాడుతున్న మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి

మరికొద్ది నెలల్లో 'మార్కాపురం జిల్లా'

8లో



రియాజ్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న మంత్రి గొట్టిపాటి

'ఒడా' మరింతగా ప్రగతి సాధించాలి

8లో

దేవుడి భూమికే శఠగోపం.!

ఆక్రమించి..
సాగు చేస్తున్న ఘనుడు.!

ప్రజాశక్తి-పెద్దారవీడు

భూముల ధరలు రోజురోజుకూ పెరిగిపోతున్నాయి. ఈ క్రమంలో అధికారంలో ఏ పార్టీ ఉంటే.. ఆ పార్టీకి చెందిన వారు ప్రభుత్వ భూములు, అసైన్డ్ భూములను ఆక్రమించుకోవడం పరిపాటిగా మారింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత దేవుడి భూములకూ శఠగోపం పెడుతున్నారు. దేవాదాయ శాఖకు చెందిన భూములను ఆక్రమించారు. బత్తాయి చెట్లు, ఇతర పంటల సాగుతో లబ్ధి పొందుతున్నారు.

ఆక్రమిత దేవాదాయ శాఖ భూమి

యర్రగొండపాలెం మండలంలోని వెంకటాద్రిపాలెంలో చెన్నకేశవస్వామి దేవాలయానికి మాన్యం భూములు అక్కడక్కడా ఉన్నాయి. దేవాదాయ శాఖ పర్యవేక్షణలో ఈ భూములన్నీ ఉండాలి. ఆ శాఖ అధికారులు ఆలయ భూములను రక్షించుకోవడంలో విఫలం కావడంతో అన్యాక్రాంతమవుతున్నాయి. వెంకటాద్రిపాలెంలోని చెన్నకేశవ దేవాలయానికి సంబంధించిన భూములు పెద్దారవీడు 2లో

సిపిఐ రాష్ట్ర మహాసభల్లో పాల్గొన్న పార్టీ జాతీయ నాయకులు

ప్రజాస్వామ్య రక్షణకు
వామపక్షాలే ప్రత్యామ్నాయం

5లో

ఉద్యోగులు, పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలి

కల్టెకరేట్ వద్ద ధర్నా

ప్రజాశక్తి - ఒంగోలుసిటీ

ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్ల సమస్యలను పరిష్కరించకపోతే గత ప్రభుత్వానికి పట్టిన గతే ఈ ప్రభుత్వానికీ తప్పదని ఉద్యోగుల జెఎసి చైర్మన్ శరత్ బాబు హెచ్చరించారు. ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ప్రకాశం భవన్ వద్ద సోమవారం ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కార్యదర్శి జి. శేషయ్య అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా శరత్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి ఏడాదిన్నర కాలం గడుస్తున్నప్పటికీ ఉద్యోగులకు రావాల్సిన నాలుగు డిఎలు, రిటైర్డ్ ఉద్యోగుల గ్రాట్యుటీ చెల్లించలేదన్నారు. గత ప్రభుత్వం పిఆర్‌సి విషయంలో కాలయాపన చేస్తే, ఈ ప్రభుత్వం దాని ఊసే ఎత్తడం లేదని దుయ్యబట్టారు. పే కమిషన్ గడువు ముగిసి మూడు సంవత్సరాలు అయినా కొత్త పిఆర్‌సి కమిటీని నియమించకపోవడం తీవ్ర నిర్లక్ష్యానికి నిదర్శనమని విమర్శించారు. తక్షణమే నూతన కమిటీని నియమించి బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఉద్యోగులు, పెన్షనర్ల హెల్త్ కార్డులపై రూ.2.50 లక్షల పరిమితిని తొలగించి పూర్తి స్థాయి వైద్య సదుపాయాలు కల్పించాలని కోరారు. సంఘం జిల్లా శాఖ ప్రధాన కార్యదర్శి సిహెచ్. రాంబాబు, యుటిఎఫ్ సీనియర్ నాయకులు మీగడ వెంకటేశ్వరరెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన ఆర్థిక బిల్లులో దొంగచాటుగా చేర్చిన పెన్షన్ సవరణ క్లాజ్‌ను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఇపిఎస్ -95 పెన్షనర్లకు కనీస పెన్షన్ రూ.9,000, డిఎ ప్రకటించాలన్నారు.సీనియర్ సిటిజన్లకు రైల్వేలో 50శాతం రాయితీని పునరుద్ధరించాలన్నారు.కేంద్ర ఉద్యోగులకు 8వ వేతన సంఘం, రాష్ట్ర ఉద్యోగులకు 12వ వేతన సవరణ కమిటీలు నియమించాలని డిమాండ్ చేశారు. అప్పటి వరకూ

ఇంటరిమ్ రిలీఫ్ (ఐఆర్) 30 శాతం ప్రకటించాలన్నారు. కమ్యూటేషన్, గ్రాట్యుటీ, ఏపీఎస్ ఆర్‌టిసి విశ్రాంత ఉద్యోగుల బకాయిలు మంజూరు చేయాలని కోరారు. అనంతరం టివి.ఆర్. సుబ్బారావు, సిహెచ్.లక్ష్మీనారాయణ, రాబిన్ రవికుమార్, విశ్రాంత డిప్యూటీ కలెక్టర్ పి. పేరయ్య మాట్లాడారు. ధర్నాకు ఏపీ ఎన్జీవో సంఘ నాయకుడు కష్ణారెడ్డి, బిఎస్ఎన్ఎల్ సంఘ నాయకుడు నాగేశ్వరరావు, పోస్టల్ సంఘ నాయకుడు కె. వీరాస్వామి రెడ్డి, ఎస్‌జిపిఎ కౌన్సిల్ సభ్యులు పరిటాల సుబ్బారావు, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.రమేష్, ఎస్‌డబ్ల్యు నాయకుడు అయ్యప్ప రెడ్డి సంఘీభావం వ్యక్తం చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారీయాకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో దామరాజు నాగేశ్వరరావు, సింగరాజు శ్రీనివాసరావు, గంథం నరసయ్య, కాకి దేవదానం, బడితల మోహనరావు, సూదనగుంట నరసింహారావు, బివి.రావు, ఎన్. వీరాస్వామి, ఐవి. ఆంజనేయులు, కాటూరి శ్రీను, ఎస్‌కె. నయీమ్ బాషా, పి. మీనాకుమారి, పి. శేషారావు తదితరులు పాల్గొన్నారు.

ధర్నా నిర్వహిస్తున్న ఉద్యోగులు, పెన్షనర్లు

మాలపాలెం దారి

మా కాలనీకి రోడ్డు వేయండి సారూ..!

వానొస్తే దారంతా బురదమయం

ప్రజాశక్తి-సీఎస్‌పురం రూరల్

మా కాలనీకి రోడ్డు వేయించండి సారూ.. అంటూ మండలంలోని కోవిలంపాడు మాలపాలెం కాలనీవాసులు వేడుకుంటున్నారు. కోవిలంపాడు బస్టాండ్ నుంచి దాదాపు 400 మీటర్ల దూరంలో మాలపాలెం ఉంది. ఈ మాలపాలెం వెళ్లేరోడ్డు అధ్వాన్నంగా ఉండడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వర్షం వచ్చిందంటే రోడ్డు మొత్తం బురదమయమై వృద్ధులు, మహిళలు జారిపడుతున్నారని గ్రామస్తులు తెలిపారు. తమ ఇబ్బందులను పంచాయతీ పాలకులు కానీ, అధికారులు కానీ పట్టించుకోకపోవడంపై కాలనీవాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తమ కాలనీకి రోడ్డు వేయించాలని కాలనీవాసులు వేడుకుంటున్నారు.

పీసీపల్లిలో సర్వేయర్ల కొరత

11 సచివాలయాలకు ముగ్గురే సర్వేయర్లు -పనుల జాప్యంతో ఇబ్బందులు పడుతున్న ప్రజలు

ప్రజాశక్తి-పీసీపల్లి

సర్వేయర్ల కొరతతో పీసీపల్లి మండల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. అరకొరగా ఉన్న సర్వేయర్లు కూడా పని ఒత్తిడితో ఇబ్బంది పడుతున్నారు. త్వరగా పనులు కావటం లేదని మండల వాసులు కూడా ఆందోళన చెందుతున్నారు. మండలం మొత్తం మీద 13 సచివాలయాలు ఉన్నాయి. అందులో ఈ మధ్యకాలంలో జరిగిన బదిలీలల్లో భాగంగా, కొందరు సొంత మండలాల్లో పనిచేయకూడదనే నిబంధనలో భాగంగా పది ఖాళీలు ఏర్పడ్డాయి. పది మంది కొరత మూలంగా ప్రస్తుతం ఉన్న ముగ్గురు మీదే మిగతా పది సచివాలయంలో పని ఒత్తిడి, భారం పడింది. భూములు రీ సర్వే చేసేందుకు ప్రభుత్వం ఆదేశించింది. మొదటి దశలో ఒక రెవెన్యూ గ్రామం విఠలాపురం పూర్తయింది. రెండో దశలో శంకరాపురం సర్వే పూర్తయింది. మూడో దశలో 11 గ్రామాలు సర్వే పూర్తి చేయాల్సి ఉంది. ఇది కూడా నవంబర్ 30 లోపు పూర్తిచేయాలని ప్రభుత్వం ఆదేశించింది. ఒకేసారి 11 సచివాలయ గ్రామాలలో సర్వే పూర్తి చేయాల్సి రావడం, కేవలం ముగ్గురు మాత్రమే సర్వేయర్లు వుండటంతో తలనొప్పిగా మారింది. గతంలో అన్ని సచివాలయాలలో సర్వేయర్లు ఉన్నప్పుడే రీ సర్వే తప్పులు తడగ్గా జరిగింది. అలాంటిది ముగ్గురితో 11 గ్రామంలో సర్వే చేయాలి. ఈ విధంగా సర్వేయర్లు కొరతతో ఇబ్బంది పడుతున్నారు. తహశీల్దార్ కానీ రెవెన్యూ సిబ్బంది గాని సర్వే విషయాల గురించి ఏం చెప్పాలో అర్థం కాని పరిస్థితిలో అయోమయంగా ఉన్నారు. నిర్ణీత గడువు అనేది చెప్పలేని పరిస్థితి. చలానా కట్టినప్పటికీ సకాలంలో సర్వే చేయలేకపోతున్నారు. కొన్ని సందర్భాలలో కొందరు చలానా కట్టకుండ వెనుతిరిగి వెళుతున్నారు. అన్నదమ్ముల భూపంపకాలు, హద్దులు లాంటి వాటికి ప్రైవేటు వ్యక్తులను ఆశ్రయిస్తున్నారు. ప్రభుత్వం మాత్రమే ఉద్యోగులు కొరతను అధిగమించేందుకు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. పిసీపల్లి మండలంలో ఆక్రమణలు, హద్దులు సమస్యలు ఉన్నాయి. సర్వేయర్లు ఉంటేనే పేదలకు న్యాయం జరగలేదు. ఇప్పుడు ఉన్న ముగ్గురుతో ఎలాంటి న్యాయం జరగదని ప్రజలకు కూడా నిరాశతో ఉన్నారు.

పీసీపల్లి సచివాలయం

దేవుడి భూమికే శఠగోపం.!

(మొదటిపేజీ తరువాయి)

మండలంలోని కంభంపాడులో ఉన్నాయి. సర్వే నెంబరు సర్వే నెంబరు 35లో 4.31 ఎకరాలు, మరో సర్వే నెంబరు 75లో 7.36 ఎకరాల విస్తీర్ణంలో భూమి ఉంది. ఆ భూమి సాగుకు అనుకూలంగా ఉంది. గతంలో కౌలు ద్వారా కొందరు రైతులు ఆ భూమిని సాగు చేసుకోవడం జరుగుతుండేది. ఈ మధ్య కాలంలో ఆ భూములకు కౌలు వేలం నిర్వహించడం లేదని తెలిసింది. రెవెన్యూ రికార్డుల్లోనూ చెన్నకేశవుని దేవాలయం పేరుతో ఆ భూములున్నాయి. ఆ భూములు అధికార పార్టీకి చెందిన వ్యక్తి ఆధీనంలో ఉన్నాయి. బత్తాయి, ఇతరత్రా పంటలతో ఆ పొలం సాగుబడిలో ఉంది. సొంత భూమి అనుకున్నాడో ఏమో మరి... ఆ భూమిలో బోరు నిర్మాణం, విద్యుత్ సౌకర్యం పొందాడు. తనదే ఈ పొలం అన్నట్లుగా వ్యవహరించాడు. అధికారులకు ఈ విషయం తెలిసినా ఎందుకో మిన్నకుండిపోయారు. ఆక్రమిత భూమి విలువ రూ. కోటికి పైగా ధర ఉంటుందని తెలిసింది. ఉన్నతాధికారులు స్పందిస్తే తప్ప ఆ భూమి ఆలయానికి దక్కదు మరి!

నారాయణస్వామి ఆలయ ఆదాయం రూ.1.77 లక్షలు

ప్రజాశక్తి- సీఎస్‌పురం రూరల్ : ప్రముఖ పుణ్యక్షేత్రమైన మిట్టపాలెం నారాయణ స్వామి వారి ఆలయానికి ఆదివారం రూ.1,77,735 ఆదాయం వచ్చినట్లు ఈవో గిరిరాజు నరసింహ బాబు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. స్వామివారి దర్శనం టికెట్లు అమ్మకం ద్వారా రూ.62,860, లడ్డు ప్రసాదం అమ్మకం ద్వారా రూ.22,620, శాశ్వత అన్నదాన పథకం నిర్వహణకు దాతలు ఇచ్చిన విరాళాలు రూ.56,223, మహాప్రకారం నిర్మాణమునకు విరాళం రూ.25,000, పంచామృత అభిషేకనకు విరాళం రూ.11,032 వచ్చినట్లు చెప్పారు. ఇందులో మహాప్రాకారం నిర్మాణమునకు కంభంవాసి చిత్తలూరు రామయ్య, రాజ్యలక్ష్మి దంపతులు రూ.25,000 విరాళం ఇచ్చినట్లు చెప్పారు.

CHANGE OF SURNAME

I,**SHARIFUN** W/O.**ASIF KHAN** , (Old name) RESIDENT OF **D.NO14-5 124, 31WARD, Saddam Street , PO:BAPATLA, DISTRICT: BAPATLA.STATE:ANDHRA PRADESH, INDIA: PIN Code: 522101**, I have Changed my Surname as **PATHAN SHARIFUN** W/O **PATHAN ASIF KHAN** Here after my Name is Known as **PATHAN SHARIFUN.**

NAME CHANGE

I,**CHIRALA CHANDRA REDDY** S/o **Srinivasa Reddy**, Resident of **Kotha Nandayapalem Village, Karlapalem Mandal, Bapatla District, Andhra Pradesh.** In my passport, my wife's name was erroneously mentioned as **USHA REDDY CHIRALA** instead of **USHA RANI CHIRALA.** I requested to concerned to change the same as **USHA RANI CHIRALA** in my passport.

AUCTION NOTICE

ఆంధ్రప్రదేశ్ పర్యాటక సంస్థకు చెందిన సూర్యలంక హోటల్ యూనిట్ నందు గల పాత సామానులు (స్క్రాప్ ఐటమ్స్)అనగా చెక్క,అల్యూమినియం, మరియు ఇనుప సామానులు, ఎలక్ట్రికల్ మొదలగు సామానులు **దీ. 29-08-2025 ఉదయం 10.00 గంటలకు** వేలం వేయబడును. వేలంలో పాల్గొన దలచిన వారు డిపాజిట్ **(తిరిగి ఇవ్వబడదు) రూ. 2000/-** రుసుమును సంబంధిత యూనిట్ నందు చెల్లించవలెను.

ఇట్లు : **డివిజనల్ మేనేజర్,**
ఎపిటిడిసి, విజయవాడ.
సెల్ :88977 02929, 77300 08442.

CHANGE OF SURNAME

I,**ASIF KHAN** (Old name) Resident of **D.NO14-5 124,31 WARD, SaddamStreet ,PO:BAPATLA, DISTRICT:BAPATLA.STATE: ANDHRA PRADESH, INDIA:PIN Code:522101,** I have Changed my Surname as **PATHAN ASIF KHAN** Here after my Name isKnown as **PATHAN ASIF KHAN.**

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

I.A 505/2025 in I.A 506/2025 in I.A 507/2025 in I.A 600/2025 in I.A 601/2025 in I.A 602/2025 in O.S.157/2010

తిమ్మిశెట్టి శ్రీనివాసులు .. పిటిషనర్/ వాది

యెదరి

కంచర్ల శ్రీనివాసులు మరియొకరు చనిపోతే వారి వారసులు ..రెస్పాండెంట్స్/ప్రతిపాదిత ప్రతివాదులు

టు,

1వ రెస్పాండెంట్/1వ ప్రతివాది

కంచర్ల శ్రీనివాసులు చనిపోతే వారసులు
3)కంచర్ల పద్మావతి భర్త శ్రీనివాసులు
4)కంచర్ల నవ్య తండ్రి శ్రీనివాసులు
5)కంచర్ల వివేక్ తండ్రి శ్రీనివాసులు

2వ రెస్పాండెంట్/2వ ప్రతివాది

కంచర్ల వెంకటరమణ చనిపోతే వారసులు
6) కంచర్ల లక్ష్మీ భర్త వెంకటరమణ
7) కంచర్ల గౌతమ్ తండ్రి వెంకటరమణ
8) కంచర్ల దివ్య తండ్రి వెంకటరమణ

పై వారందరి నివాసం
హౌస్ నెం 2-5-1, కశెట్టి వారి స్ట్రీట్, గిద్దలూరు టౌన్ మరియు మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబర్ దావా మరియు పిటిషన్‌లో మీపై పరిహారం కొరకు దాఖలు చేసి యున్నందున, మీకు నోటీసు నిమిత్తము 28-08-2025 తేదికి వాయిదా వేసియున్నారు. కనుక తేదీ28-08-2025 ఉదయం 10:30 గంటలకు మీరు స్వయముగా కానీ, మీ వకీలు గారి ద్వారా గాని పై కోర్టులో సంజాయిషీ చెప్పుకోవలసియున్నది. లేని యెడల మీ పరోక్షమందు దావా మరియు పిటిషన్ ను విమర్శించి తీర్మానించబడును

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

వాయిదా తేదీ: 28-08-2025

ఇట్లు
కాకునూరి హిమశేఖరరెడ్డి,
పిటిషనర్ పరం న్యాయవాది,
గిద్దలూరు, ప్రకాశం జిల్లా.

CHANGE OF NAME

I, CHENNAREDDY BALANARASIMHA REDDY (Old Name)S/o. NARASAIAH, Residing at Door No.1-68, Kuchipudi Village, Marripudi Mandal, Prakasam District, Andhra Pradesh-523240. I have change my name as CHENNAREDDY NARASIMHA RAO (New Name) S/o. NARASAIAH Hence after my name known as CHENNAREDDY NARASIMHA RAO (New Name) S/o. NARASAIAH will be applicable for all purpose

IN THE COURT OF THE Ist ADDL. CIVIL JUDGE (JUNIOR DIVISION) ONGOLE

O.S.No. 968/2024

Between :
Avula Narayana Reddy ... Plaintiff
Vs
Maturi Jali Reddy ... Defendant

To
Maturi jali Reddy,
S/o.Venkata Reddy,
Cultivation,
Aged About 35 Years, Hindu,
R/o.Madanur Village,
Kothapatnam Mandal,
Prakasam District.

Please take notice that since you are evading to take summons sent through court in the above suit the Honorable Court has ordered publication of the suit summon through publication. The above call stands posted to 12-09-2025 for your appearance either personally or through an advocate by 10.00 a.m. failing which you will be set ex-party and matter will be proceeded further.

Hearing date : 12-09-2025

K.Raghava Rao,
O.Narasimha Sastry,
SK.Jakeer Hussain,
Advocates for plaintiff, Ongole.

పేదల సంక్షేమమే ధ్యేయం : సత్య

ప్రజాశక్తి-పొన్నలూరు

రైతుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర మార్కెటింగ్ బోర్డ్ చైర్మన్ దామచర్ల సత్య తెలిపారు. మండల పరిధిలోని చెరుకూరు గ్రామంలో సొసైటీ చైర్మన్‌గా వద్దే మాల్యాద్రి, డైరెక్టర్లుగా కె. మాల్యాద్రి, ఆదయ్య సోమవారం ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా సత్య మాట్లాడుతూ రాష్ట్రంలో లోటు బడ్జెట్ ఉన్నప్పటికీ కూటమి ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు చేస్తుందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అక్కా చెల్లెమ్మలకు స్త్రీ శక్తి పథకం ద్వారా ఆర్‌టిసి బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించినట్లు తెలిపారు. సంఘమేశ్వర ప్రాజెక్టు పూర్తి చేసి గ్రామాల్లో ప్రజలకు త్రాగు సాగునీరు అందేలా

మాట్లాడుతున్న దామచర్ల సత్య

కృషి చేస్తానని తెలిపారు. తొలుత చెరుకూరు గ్రామస్తులు ర్యాలీగా సొసైటీ కార్యాలయం వరకూ సత్యను తీసుకొచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు అనుమోలు సాంబశివరావు, మండల నాయకులు కర్ణ కోటిరెడ్డి, మాజీ ఎంపిపి కొండ్రగుంట శ్రీనివాసరావు, మండల మాజీ అధ్యక్షుడు మండవ ప్రసాద్ , మాజీ సర్పంచి పల్లపోతు ప్రసాద్, మండవ మురళీమోహన్, నేలపాటి వెంకటేశ్వర్లు, ఉన్నం శ్రీనివాసరావు, పిల్లి వెంకటనారాయణ, మన్నం రమణయ్య, దాసరి కష్టారావు, మల్లికార్జునరావు, పల్లపోతు రమేష్ బాబు, తిరుపతయ్య, రమణారెడ్డి, పల్లపోతు వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే విజయ్‌కుమార్

బుచ్చయ్య చౌదరికి నివాళి

ప్రజాశక్తి-మద్దిపాడు

మండల పరిధిలోని పెద్దకొత్తపల్లి గ్రామ మాజీ సర్పంచి పోతినేని బుచ్చయ్య చౌదరి అనారోగ్యంతో బాధపడుతూ వైద్యశాలలో చికిత్స పొందుతూ మృతిచెందారు. సోమవారం అంత్యక్రియలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బిఎన్.విజయ్ కుమార్ బుచ్చయ్య చౌదరి మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. గ్రామాభివృద్ధికి బుచ్చయ్య చౌదరి చేసిన సేవలను కొనియాడారు. నివాళు లర్పించిన వారిలో టిడిపి మండల అధ్యక్షుడు ఉప్పుగుండూరి నాగేశ్వరరావు, నియోజకవర్గ సమన్వయకర్త సలహాదారులు మండవ జయంత్ బాబు, టిడిపి మండల ప్రధాన కార్యదర్శి మందపల్లి శ్రీనివాసరావు, సీనియర్ నాయకులు పోతినేని శ్రీనివాసరావు, గట్టినేని అయ్యప్ప, కావూరి విజయ్ రాజు, గడ్డం రవి, మొనపాటి రామకృష్ణ తదితరులు ఉన్నారు.

నేడు రైతు సంఘం మండల మహాసభ

ప్రజాశక్తి-మద్దిపాడు

రైతు సంఘం మండల ప్రథమ మహాసభ మంగళవారం నిర్వహిస్తున్నట్లు ఆ సంఘం మండల బాధ్యులు కనపర్తి సుబ్బారావు, జె. వెంకటరామిరెడ్డి సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. మద్దిపాడులోని కళా కేంద్రం వద్ద మంగళవారం ఉదయం 10 గంటలకు మహాసభ నిర్వహిస్తున్నట్లు వారు పేర్కొన్నారు. మహాసభకు రైతు సంఘం జిల్లా నాయకులు పమిడి వెంకటరావు, దుద్దూరి జయంత్ బాబు, ఎస్‌కెఎం జిల్లా నాయకులు చుండూరి రఘురాం హాజరు కానున్నట్లు తెలిపారు. మహాసభలో వ్యవసాయ రంగంపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్పొరేట్ల ప్రమేయంపై చర్చించనున్నట్లు తెలిపారు. మండల పరిధిలోని రైతులందరూ మహాసభలో పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు.

వినాయక చవితి ఉత్సవాలు ప్రశాంతంగా నిర్వహించుకోవాలి

పజాశక్తి-టంగుటూరు

వినాయక చవితి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని టంగుటూరు ఎస్ఐ. నాగమల్లేశ్వరరావు తెలిపారు. విగ్రహ కమిటీ సభ్యులతో సోమవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మట్లాడుతూ వినాయక మండపాల వద్ద మత్తు పానీయాలు సేవించరాదన్నారు. మైకులు, డిజెలు తక్కువ సౌండ్‌తో వినియోగించుకోవాలని మండపాల వద్ద రాత్రి సమయంలో కమిటీ మెంబర్స్ ఉండాలన్నారు. ఊరేగింపు సమయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఎవరైనా నిబంధనలు పాటించకపోతే చర్యలు తప్పవని హెచ్చరించారు.

పిన్నిక విజయమ్మకు ఘన నివాళి

ప్రజాశక్తి-చీమకుర్తి

చీమకుర్తికి పట్టణానికి చెందిన ప్రజాకవి పిన్నిక శ్రీనివాసరావు సతీమణి, పారిశుధ్య కార్మికురాలు పిన్నిక విజయమ్మ ఇటీవల మృతిచెందారు. ఆమె సంతాపసభ అణగారిన కులాల ఐక్యవేదిక వ్యవస్థాపక అధ్యక్షుడు పేరం శ్రీనివాసరావు అధ్యక్షతన సోమవారం నిర్వహించారు. సభలో పలువురు నాయకులు పాల్గొని విజయమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నివాళు లర్పించిన వారిలో మద్దిపాడు ఎఎంసి మాజీ చైర్మన్ మారం వెంకారెడ్డి, జనవిజ్ఞాన వేదిక జిల్లా గౌరవాధ్యక్షుడు డాక్టర్ బి జవహర్, జడ్‌పిటిసి వేమా శ్రీనివాసరావు, విప్లవ రచయితల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కృష్ణ, చేనేత జన సమాఖ్య జాతీయ అధ్యక్షుడు మాచర్ల మోహన్‌రావు, ఎరుకల హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు మోహన్ కుమార్ ధర్మ, కుల నిర్మూలన పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి దుడ్డు వెంకటరావు, బీసీ ఫెడరేషన్ రాష్ట్ర నాయకుడు ఊటుకూరు వెంకటేశ్వర్లు, ఆల్ ఇండియా బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పరంజ్యోతి,



విజయమ్మ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఎస్‌కె సైదా, సంతనూతలపాడు నియోజక వర్గ ఇన్‌ఛార్జి పస్తుమర్తి సుధాకర్, ఎస్‌సి సెల్ జిల్లా అధ్యక్షుడు మన్నం ప్రసన్న రాజు, ఎంఆర్‌పిఎస్ జిల్లా కన్వీనర్, కొరటి ఆనంద్ మాదిగ, గిరిజన పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు పేరం సత్యం, కెవిపిఎస్ నాయకులు టిజరామారావు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు కంకణాల వెంకటేశ్వర్లు, సిఐటియు జిల్లా అధ్యక్షుడు కాలం సుబ్బారావు, కె. రాఘవరావు తదితరులు పాల్గొన్నారు.

వికలాంగుల ధర్నాను భగ్నం చేసిన పోలీసులు

ప్రజాశక్తి - ఒంగోలు సిటీ

పింఛన్లను నిలిపివేయడాన్ని నిరసిస్తూ వైసిపి ఆధ్వర్యంలో వికలాంగులు తలపెట్టిన ధర్నాను పోలీసులు భగ్నం చేశారు. వైసిపి వికలాంగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా సోమవారం ధర్నాకు పిలుపునిచ్చారు.అందులో భాగంగా వైసిపి వికలాంగుల సంఘం ఆధ్వర్యంలో ఉదయం 10.30 గంటలకు ధర్నాలో పాల్గొనేందుకు వికలాంగులు ప్రకాశం భవనం వద్దకు వచ్చారు. ఆందోళన కారులను సిఐలు శ్రీనివాసరావు, వై. నాగరాజు ఆధ్వర్యంలో ప్రకాశం భవనం వెలుపల అడ్డుకున్నారు.కలెక్టరేట్ ఇరువైపులా గేట్లను మూసివేసి ఆందోళన కారులు లోపలికి అనుమతించలేదు. ఈ క్రమంలో మాజీ మంత్రి మేరుగ నాగార్జున, వైసిపి జిల్లా పరిశీలకుడు బత్తుల బ్రహ్మానందరెడ్డి, వైసిపి ఒంగోలు నియోజకవర్గ సమన్వయ కర్త చుండూరు రవిబాబు, నగర అధ్యక్షుడు కటారి శంకర్ పార్టీ శ్రేణులతో ప్రకాశం భవన్ వద్దకు చేరుకున్నారు. తాము ధర్నా చేయమని కలెక్టర్‌ను కలిసి వినతి పత్రం

కలెక్టర్‌కు వినతి పత్రం అందజేస్తున్న నాయకులు, వికలాంగులు

అందజేస్తామని చెప్పారు. దీంతో పోలీసులు కొద్దిమంది వికలాంగులను లోనికి అనుమతించారు. గీవెన్స్‌లో కలెక్టర్ తమీమ్ అన్సారియాకు వినతిపత్రం అందజేశారు. అర్హులకు పింఛన్లు పునరుద్ధరించాలని కలెక్టర్‌ను కోరారు. స్పందించిన కలెక్టర్ విచారించి అర్హులకు న్యాయం చేయాలని డిఆర్ డిఎ పీడీ నారాయణ,వికలాంగుల సంక్షేమ శాఖ పీడీ అర్చనను ఆదేశించారు. ఈ కార్యక్రమం పలువురు వికలాంగులు, వైసిపి నాయకులు పి.రాజీవ్, చెంచి రెడ్డి. రవణమ్మ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థినులకు అభినందనలు

ప్రజాశక్తి-టంగుటూరు : టంగుటూరు మండలం తూర్పు నాయుడుపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థినులు జిల్లా సాఫ్ట్ బాల్ జట్టుకు ఎంపికయ్యారు. 8వ తరగతి విద్యార్థిని చైత్ర, 9వ తరగతి విద్యార్థిని వై. సుజనా, గ్రేస్, ధరణి, హాసిని జిల్లా జట్టుకు ఎంపికయ్యారు. జిల్లా జట్టుకు ఎంపికైన విద్యార్థినులకు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎన్‌వి.సుధారాణి. ఉపాధ్యాయులు, సర్పంచి రవి కుమార్ అభినందించారు.

జిల్లా జట్టుకు ఎంపికైన విద్యార్థినులతో ఉపాధ్యాయులు

పోక్సో కేసులో నిందితుడికి మూడేళ్ల జైలు

ప్రజాశక్తి - ఒంగోలు సబర్బన్,హనుమంతునిపాడు

పోక్సో కేసులో ఓ వ్యక్తికి మూడేళ్ల జైలు శిక్ష మరియు రూ.7000 జరిమానా విధిస్తూ పోక్సో కోర్టు జడ్జి కె. శైలజ సోమవారం తీర్పు చెప్పారు. హనుమంతునిపాడు మండలానికి చెందిన బాలికపై, అదే మండలానికి చెందిన ధనేకుల తిరుపతయ్య అనే వ్యక్తి 2000 సంవత్సరంలో బంకులో ఒంటరిగా ఉన్న బాలిక వద్ద వెళ్లాడు. కూల్ డ్రింక్ అడిగి తీసుకున్నాడు. అనంతరం బాలిక పట్ల అసభ్యంగా ప్రవర్తించారు. బాలిక భయంతో పెద్దపెద్దగా కేకలు వేయడంలో తిరుపతయ్య పారిపోయాడు. ఊరుకు వెళ్లిన తల్లిదండ్రులు సాయంత్రం ఇంటికి వచ్చారు.ఏడుస్తున్న కూతురిని చూసి ఏమి జరిగిందని అడుగగా ఆమె జరిగిన విషయం గురించి తెలిపింది. దీంతో వారు పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. అప్పటి ఎస్ఐ వై.శ్రీహరి కేసు నమోదు చేశారు. అప్పటి కనిగిరి సిఐ కె.వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో కేసు దర్యాప్తు చేపట్టి నిందితుడిని అరెస్ట్ చేసి కోర్టులో హాజరు పరిచారు. అనంతరం పోలీసులు సమయానుసారం సాక్షులను కోర్టుకు హాజరు పరిచారు. స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ గొట్టిపాటి శ్రీనివాసరావు ప్రాసిక్యూషన్ తరుపున వాదించారు. ఎస్పీ మార్గదర్శకత్వంలో ప్రత్యేక పోక్సో మానిటరింగ్ టీం ద్వారా సమర్థవంతంగా ట్రయల్ నడిపి సరైన సాక్షాదారాలతో నిందితుడుపై పలు సెక్షన్ల క్రింద నేర నిరూపణ చేశారు. దీంతో పోక్సో కోర్ట్ జడ్జి కె.శైలజ నిందితుడుకి మూడేళ్ల జైలు, మరియు రూ.7000 జరిమానా విధించారు. పోక్సో కేసులో ముద్దాయికి శిక్ష పడేలా కషిచేసిన అప్పటి కనిగిరి సిఐ కె.వెంకటేశ్వరరావు , ప్రస్తుత ఖాజావలి, స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ గొట్టిపాటి శ్రీనివాసరావు, కనిగిరి హెడ్ కానిస్టేబుల్ హుస్సేన్ , కోర్ట్ లైజన్ ఎఎస్ఐ ఇవి. స్వామి, కానిస్టేబుల్ ఎం.యల్లమందను ఎస్పి దామోదర్ ప్రత్యేకంగా అభినందించారు.

నిందితుడికి రెండేళ్ల జైలు

ప్రజాశక్తి - ఒంగోలు సబర్బన్

చిన్నారిని హింసిన కేసులో నిందితుడికి రెండేళ్ల జైలు, రూ.10 వేల జరిమానా విధిస్తూ ఒంగోలు ఫస్ట్ క్లాస్ అండ్ ఎక్సైజ్ కోర్టు స్పెషల్ జుడిషియల్ మెజిస్ట్రేట్ కోమలి వల్లి శుక్రవారం తీర్పు చెప్పారు. నాగులుప్పలపాడు మండలంలోని మాచవరం గ్రామానికి చెందిన భూపతి సుధీర్ అనే వ్యక్తి ఓ మహిళతో సన్నిహిత సంబంధం పెట్టుకున్నాడు. ఆమె మూడేళ్ల కుమార్తె అడ్డుగా ఉందని, నిరంతరం పాపను కొట్టుతూతూ చిత్రహింసలకు గురిచేస్తున్నాడు. ఈ విషయం గురించి తెలుసుకున్న శిశు సంరక్షణ శాఖ అధికారి పురుషోత్తమ రావు నాగులుప్పలపాడు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. అప్పటి ఎస్ఐ కె. పాండురంగారావు కేసు నమోదు చేసి అన్ని కోణాల్లో కేసు దర్యాప్తు చేపట్టి నిందితుడిపై కోర్టులో ఛార్జ్ షీట్ కోర్టులో దాఖలు చేశారు. అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ పి.శ్రావణ్ కుమార్ ప్రాసిక్యూషన్ తరుపున వాదించారు. పోలీస్ సిబ్బంది సాక్షులను కోర్టులో సమయానుసారం హాజరు పరిచాడు. సాక్ష్యాధారాలతో నిందితుడుపై నేరనిరూపణ కావడంతో జడ్జి కోమలి వల్లి రెండేళ్ల జైలు, మరియు రూ10,000 జరిమానా విధిస్తూ తీర్పునిచ్చారు.

పరీక్ష సామగ్రి అందజేత

ప్రజాశక్తి -మద్దిపాడు

విద్యార్థుల అభ్యున్నతికి తన వంతు కృషి చేస్తానని త్రివేణి కృష్ణవేణి విద్యాసంస్థల డైరెక్టర్, నానమ్మ చారిటబుల్ ట్రస్ట్ కార్యదర్శి డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి తెలిపారు. మండల పరిధిలోని తెల్లబడు- దొడ్డవరంలోని పరుచూరి నరసింహయ్య ఉన్నత పాఠశాల విద్యార్థులకు గొల్లపూడి వెంకటసుబ్బమ్మ 11వ జయంతి సందర్భంగా పరీక్ష సామగ్రి, విరాయిలు సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా వీరేంద్ర చౌదరి మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదువుకొని గ్రామానికి మంచి పేరు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రమేష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

హెచ్‌ఎంల సంఘం కార్యవర్గం ఎన్నిక

ప్రజాశక్తి - బాపట్ల

కెవి శ్రీనివాసరావు

వివి కృష్ణారావు

ఎపి ప్రధానోపాధ్యాయుల సంఘం జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక స్థానిక మునిసిపల్ ఉన్నత పాఠశాల ఆవరణలో సోమవారం నిర్వహించారు. జిల్లా నూతన అధ్యక్షులు కెవి శ్రీనివాసరావు, కార్యదర్శి జమ్ముల పాలెం జెడ్‌పి హై స్కూల్ హెచ్‌ఎం వివి కృష్ణారావు ఎన్నిక య్యారు. వీరితోపాటు ఆర్థిక కార్యదర్శి ఎన్ శ్రీనివాసరావు, రాష్ట్ర కౌన్సిలర్లు కారంచేడు ఎంఈఓ ఎం వెంకటేశ్వర్లు, అమృతలూరు ఉన్నత పాఠశాల హెచ్‌ఎం కె నిరీక్షణరావు, ఇడుపులపాడు విఆర్‌హెచ్ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం పిడపర్తి పేరిరెడ్డి, నియమితులు అయ్యారు. వీరితోపాటు మరో 21 మంది సభ్యులతో కమిటీ ఎన్నికైనది. కమిటీ ఎన్నికకు హెచ్‌ఎంల సంఘం రాష్ట్ర కార్యదర్శి పివి రామారావు హాజరయ్యారు. ఎన్నికలను జి సత్యం పర్యవేక్షించారు.

సర్వే పరిశీలిస్తున్న తహశీల్దారు జె ప్రభాకరరావు

స్వామిత్వ సర్వే నిక్కచ్చిగా చేయాలి

ప్రజాశక్తి - చిన్నగంజాం

స్వామిత్వ సర్వే నిక్కచ్చిగా నిర్వహించాలని తహశీల్దారు జె ప్రభాకరరావు అన్నారు. మండలంలో జరుగుతున్న స్వామిత్వ సర్వేను ఆయన సోమవారం పరిశీలించారు. స్వామిత్ర సర్వే వలన పంచాయతీరాజ్ పనితీరు మెరుగు పడుతుందని అన్నారు. ప్రజల జీవన అభివృద్ధికి తోడ్పడుతుందని, భవిష్యత్తులో భారత ప్రజలకు ఈ సర్వే చాలా ఉపయోగకరమని అన్నారు. సర్వేలో పాల్గొనే సిబ్బంది చిత్తశుద్ధితో సర్వే చేపట్టాలని కోరారు. ఈ సర్వే ఫలితాలు సక్రమంగా అందిపుచ్చుకోగలమని సూచించారు. కార్యక్రమంలో ఎంపిడిఒ పూర్ణచంద్రరావు, పంచాయతీ కార్యదర్శి కె అంజయ్య పాల్గొన్నారు.

ఎంపిడిఒకు వినతి పత్రం అందజేస్తున్న మహిళలు

రోడ్డు నిర్మించాలని వినతి

ప్రజాశక్తి - వేటపాలెం

రోడ్డు లేక వృద్ధులు, వికలాంగులు తీవ ఇక్కట్లు ఎదుర్కొంటున్నారని, తమకు రోడ్డు వేయించాలని కోరుతూ స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో ఎంపిడిఒ ఎం రాజేష్ బాబుకు మహిళలు వినతిపత్రం సోమవారం అందజేశారు. మండలంలోని దేశాయిపేట పంచాయితీ కేపాల్ కాలని 9వ వార్డులో రోడ్డు లేక తీవ్ర ఇబ్బంది ఎదుర్కొంటున్నట్లు తెలిపారు. ప్రస్తుతం ఉన్న దారిలో పెద్ద, పెద్ద గుంటల పడి వర్షపు నీరు నిలబడి అనారోగ్యానికి గురవుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. నూలు మిల్లు గోడ నుండి విశ్వేశ్వరయ్య ఇంటి వరకు రోడ్డు నిర్మించాలని కోరారు.

బాల్య వివాహాల నిర్మూలనపై అవగాహన

ప్రజాశక్తి-టంగుటూరు

బాల్య వివాహాల వల్ల కష్ట, నష్టాలు తప్పవని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి షేక్ ఇబ్రహీం షరీఫ్ తెలిపారు. స్థానిక ఎంపిడిఒ కార్యాలయం వద్ద అవగాహన సదస్సు సోమవారం నిర్వహించారు. తహశీల్దారు జి ఆంజనేయులు, ఎంపిడిఒ దేవసేన కుమారి సిడిపిఒ మల్లేశ్వరి, డాక్టర్ బాలాజీ అశోక్, ఎస్ఐ నాగమల్లేశ్వరరావు, వావిలాల సదాశివ శాస్త్రి పాల్గొన్నారు.

కష్టపడి పనిచేసే కార్యకర్తలకు అగ్రస్థానం

టిడిపి పార్లమెంటు సభలో మంత్రులు గొట్టిపాటి రవికుమార్, అనగాని సత్యప్రసాద్

మాట్లాడుతున్న మంత్రులు గొట్టిపాటి రవికుమార్, అనగాని సత్యప్రసాద్

ప్రజాశక్తి - బాపట్ల

తెలుగుదేశం కోసం కష్టపడి పనిచేసే కార్యకర్తలకు నామినేటెడ్ పదవుల్లో అగ్రస్థానం కల్పించనున్నట్లు మంత్రులు గొట్టిపాటి రవికుమార్, అనగాని సత్య ప్రసాద్ అన్నారు. స్థానిక టిడిపి కార్యాలయంలో శాసన సభ్యులు వేగేసే నరేంద్ర వర్మ అధ్యక్షతన జరిగిన విస్తృతస్థాయి సమావేశంలో మంత్రులు మాట్లాడారు. పార్లమెంట్ కమిటీ, అనుబంధ కమిటీలు, సాధికార కమిటీల ప్రతిపాదనలు స్వీకరించినట్లు తెలిపారు. అయా కమిటీల ఎంపికపై క్షేత్రస్థాయిలో నాయకులు, కార్యకర్తల అభిప్రాయాలు పరిగణలోకి తీసుకుని పార్టీ కోసం అహర్నిశలు శ్రమించే వారి వివరాలు అధిష్టానం దృష్టికి తీసుకువెళ్లి ఆయా కమిటీల్లో కీలక బాధ్యతలు అప్పగిస్తామని అన్నారు. కమిటీల నియామకాలపై నాయకులు, కార్యకర్తల ప్రతిపాదనలు పార్లమెంట్ పరిశీలకులు అధ్యయనం చేసి అధిష్టానానికి నివేదిస్తారని అన్నారు. అనంతరం కమిటీల ఏర్పాటులో ఎవరికి స్థానం కల్పించాలనే విషయంలో అధిష్టానం తుది నిర్ణయం తీసుకుంటుందని అన్నారు. క్రమశిక్షణ, అంకితభావంతో పని చేసే నాయకులకు అధినేత చంద్రబాబు, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్ పెద్దపీట వేస్తారని తెలిపారు. కార్యకర్తే అధినేతని భావిస్తూ తీర్చిదిద్దే ఏకైక పార్టీ తెలుగుదేశమని సగర్వంగా తెలియజేస్తున్నామని అన్నారు. నరేంద్ర వర్మ మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకువెళ్లాలని కోరారు. టిడిపి విజయమే ధ్యేయంగా 2024 సార్వత్రిక ఎన్నికల్లో కార్యకర్తల కష్టంతో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని అన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో తెలుగుదేశం అభ్యర్థుల గెలుపు కోసం ప్రతి కార్యకర్త సైనికుల్లా పనిచేసి గెలిపించాలని అన్నారు. సిని హీరో, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ 50 ఏళ్లు సినీ రంగ ప్రస్థానం పూర్తి చేసుకున్న సందర్భంగా అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో చీరాల, వేమూరు, సంతనూతలపాడు ఎమ్మెల్యేలు ఎంఎం కొండయ్య, నక్కా ఆనంద బాబు, బి ఎన్ విజయ్ కుమార్, తెలుగుదేశం బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు సలగల రాజశేఖర్, నియోజకవర్గ పరిశీలకులు దొంతు శివ సాంబి రెడ్డి, శాసనమండలి సభ్యులు, చీఫ్ విప్ పంచుమర్తి అనురాధ, బీరంకి వెంకటగురుమూర్తి, దున్నే సుబ్బారెడ్డి, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి తాతా జయప్రకాష్ నారాయణ పాల్గొన్నారు.

కోర్టు ఉత్తర్వుల ఉల్లంఘనపై ఫిర్యాదు

ఎస్‌పికి అర్జీ ఇచ్చిన దేవరాజు

ప్రజాశక్తి - చీరాల

అద్దె ఒప్పందం విషయం కోర్టు విచారణలో ఉండగా తన హాస్పిటల్‌కు తాళం వేసి ఇబ్బంది పెడుతున్నారని, తనకు న్యాయం చేయాలని కామాక్షి కేర్ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ తాడివలస దేవరాజు సోమవారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో జరిగిన ప్రజా పిర్యాదుల వేదికలో పిర్యాదు చేశారు. భవనం యజమాని బుర్ల వెంకట్రావు నుండి తనకి ఆపద ఉందని, కోర్టులో వివాదం ఉండగా భవనాన్ని ఆక్రమించాడని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ సందర్భంగా దేవరాజు మాట్లాడుతూ ఈనెల 22న ఉదయం 5 గంటల సమయంలో బుర్ల వెంకటరావు అతని బంధువులు, అనుచరులు హాస్పిటల్‌పై దాడికి దిగారని తెలిపారు. అక్కడే ఉన్న తమ అన్నయ్య సురేష్ తనకు ఫోన్ చేశాడని తెలిపారు. హాస్పిటల్ దగ్గర పెద్ద గొడవ జరుగుతుందని, బుర్ల వెంకట్రావు తన ప్రైవేట్ సైన్యం సుమారుగా 40 మందితో వచ్చి హాస్పటల్ భవనంపై ఉన్న ఖరీదైన నేమ్ బోర్డులు, ఫ్లెక్సీలు చింపివేశారని తెలిపారు. దాడి దృశ్యాలు రికార్డు కాకుండా సీసీ కెమెరాలు ధ్వంసం చేశారని అన్నారు. నైట్ డ్యూటీలో ఉన్న హాస్పిటల్ సిబ్బంది సుదీర్ వీడియో తీస్తుండగా అడ్డుకున్నారని తెలిపారు. దాడిలో భవన యజమాని బుర్ల వెంకట్రావు, అతని బంధువులు బోయిన శ్రీను, గవిని అశోక్, పమిడి భాస్కరరావు, బుర్ల మురళి, బుర్ల సుబ్బారావు, వెంకట్రావుతో పాటు మరి కొంత మంది ప్రవేట్ సైన్యం అక్రమంగా దౌర్జన్యం చేశారని తెలిపారు. హాస్పిటల్ లోపలికి వచ్చి హాస్పిటల్‌లోని అధునాతన వైద్య పరికరాలు ధ్వంసం చేశారని ఆరోపించారు. హాస్పటల్‌లో హల్ చల్ చేసి తప్పుడు కేసు బనాయించేందుకు మాదక ద్రవ్యాలు, మారణాయుధాలు, దాచినట్లు తనకు అనుమానం ఉందని పేర్కొన్నారు. తాను హాస్పిటల్‌కు వచ్చి వివాదం కోర్టులో ఉండగా ఇదేంటని అడగ్గా 'నా బిల్డింగు, నా ఇష్టం' అని అంటూ, సీరియస్‌గా 'కోర్టులో నువ్వు చూసుకో, నేను ఇక్కడ చూసుకుంటాను, నీ అంతు చూస్తానని, నిన్ను భూమిపై తిరగకుండా చంపేస్తానని తనను బెదిరించాడని పేర్కొన్నారు. హాస్పిటల్ ప్రొటెక్షన్ యాక్ట్ ప్రకారం హాస్పటల్ సిబ్బంది, డాక్టర్‌ను ఏటువంటి ఇబ్బందికి గురి చేయకూడదని, ఇంటెన్షన్‌గా తమను హాస్పిటల్లోనికి వెళ్లకుండా క్రిమినల్ ఇంటెక్షనల్‌తో ముందుగానే ప్రైవేట్ సైన్యాన్ని ఏర్పాటు చేసుకొని బలవంతంగా హాస్పిటల్ భవానికి తాళం వేసి స్వాధీనం చేసుకున్నారని అన్నారు. ఉదయం నుంచి తమ వద్ద వైద్య సేవలు పొందుతున్న రోగులు మందుల కోసం, వైద్య సేవల కోసం భవనం ముందు పడిగాపులు గాస్తున్నారని తెలిపారు. తనపై తప్పుడు కేసులు పెట్టాలనే దురుద్దేశంతో హాస్పిటల్‌పై తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. తనపై దాడిచేసే అవకాశం ఉన్నందున తనకు ప్రాణ రక్షణ కల్పించి, హాస్పిటల్ తాళాలు తీయించాలని కోరారు.

మాట్లాడుతున్న దేవరాజు

అర్జీలు స్వీకరిస్తున్న ఆర్డీఒ రామలక్ష్మి

అర్జీలు సంతృప్తికరంగా పరిష్కరించాలి

ప్రజాశక్తి - రేపల్లె

ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ప్రజలు ఇచ్చే అర్జీలు పూర్తి స్థాయిలో విచారించి పిర్యాదు దారులు సంతృప్తి చెందే విధంగా, అర్జీలు పునరావృతం కాకుండా పరిష్కారం చూపాలని ఆర్‌డిఒ రామలక్ష్మి అధికారులకు సూచించారు. స్థానిక ఆర్‌డిఒ కార్యాలయంలో ప్రజా సమస్యల ఆమె సోమవారం వినతి పత్రాలు స్వీకరించారు. ఈ సందర్భంగా వివిధ సమస్యలపై ఏడుగురు అర్జీలు వచ్చినట్లు తెలిపారు. అర్జీదారుల సమస్యలు ముఖాముఖిగా అడిగి తెలుసుకున్నారు. అర్జీల పరిష్కారానికి సంబంధిత అధికారులకు పంపించినట్లు తెలిపారు. కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పెన్నులు బహుకరిస్తున్న ఉపాధ్యాయులు

ఉన్నత భవిష్యత్తు పొందాలి

ప్రజాశక్తి - పర్చూరు

దాతల సహకారం అందిపుచ్చుకొని విద్యార్థులు ఉన్నత భవిష్యత్తు అందుకోవాలని ఎంఈఓ శివ కోటేశ్వరరావు కోరారు. స్థానిక జడ్పీ స్కూల్లో తల్లి, దండ్రులు లేని విద్యార్థినీ, విద్యార్థులకు పరీక్షల అట్టలు, రాత పెన్నులు బహుకరించారు. క్రమశిక్షణతో మెలిగి ఉన్నత విద్య అభ్యసించాలని కోరారు. ఆర్థికంగా వెనుకబడిన, తల్లి, దండ్రులు లేని విద్యార్థులను ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఎంఈఓ వెంకటరామయ్య, హెచ్‌ఎం నాగిరెడ్డి, తెలుగు ఉపాధ్యాయులు పి హనుమంతరావు, కెవిడి ప్రసాద్ పాల్గొన్నారు.

ఐటిఐ ప్రవేశ దరఖాస్తులకు ఆహ్వానం

ప్రజాశక్తి - రేపల్లె

స్థానిక శారద ఐటిఐ కళాశాలలో 3వ దశ అడ్మిషన్ల కొరకు విద్యార్థులు దరఖాస్తులు చేసుకోవాలని కరస్పాండెంట్ బడుగు వెంకటనారాయణ కోరారు. ఎలక్ట్రీషియన్, ఫిట్టర్, డ్రాఫ్ట్స్ మెన్ సివిల్, డీజిల్ మెకానిక్ కోర్సుల్లో అడ్మిషన్లు జరుగుతున్నాయని అన్నారు. ఈనెల 26న 3వ దశ అడ్మిషన్ల ప్రక్రియ పూర్తవుతుందని అన్నారు. ఐటిఐలో చేరదల్చుకున్న అభ్యర్థులు వెంటనే తమ కళాశాల ప్రిన్సిపల్‌ను సంప్రదించాలని కోరారు. ప్రభుత్వ ఫీజుతో ఐటిఐ అడ్మిషన్ పొందవచ్చని అన్నారు. అర్హత గల ప్రతి విద్యార్థికి కులంతో సంబంధం లేకుండా స్కాలర్షిప్ సౌకర్యం అందుబాటులో ఉందన్నారు. బాలికలు కూడా ఐటిఐలో చేరవచ్చని అన్నారు. 10వ తరగతి అర్హతతో ఐటిఐ అడ్మిషన్లు జరుగుతున్నాయని తెలిపారు. వివరాలకు 98498 08924 నెంబర్లో సంప్రదించాలని కోరారు.

వినాయక మట్టి ప్రతిమలు పంపిణీ చేస్తున్న దృశ్యం

మట్టి వినాయకుడినే పూజిద్దాం

ప్రజాశక్తి - అద్దంకి

మండలంలోని బొమ్మనంపాడు జెడ్‌పి ఉన్నత పాఠశాలలో తాటిబోయిన వెంకటేశ్వర్లు కుమారుడు వెంకటేశ్వర సీడ్స్ ప్రొప్రయిటర్ తాటిబోయిన వెంకట సుబ్బారావు వందకుపైగా మట్టి వినాయకుడి బొమ్మలను విద్యార్థినీ, విద్యార్థులకు సోమవారం అందించారు. హెచ్‌ఎం సిహెచ్‌వి శ్రీనివాసమూర్తి మాట్లాడుతూ మట్టి బొమ్మలను నీటిలో కలపడం వల్ల ఎటువంటి కలుషితం వుండదని తెలిపారు.

లక్ష్యాల సాధన కృషి: దామచర్ల

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

చిన్నతనంలోనే విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని వాటి సాధన కృషి చేయాలని ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ రావు పిలుపునిచ్చారు. స్థానిక ఎస్ఎస్ఎన్ జూనియర్ కళాశాల యుఫోరియా ఫెస్ట్‌ను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ఎస్ఎస్ఎన్ విద్యాసంస్థల డైరెక్టర్ వై సత్యనారాయణ రెడ్డి అధ్యక్షత వహించారు.

ప్రజాస్వామ్య రక్షణకు

వామపక్షాలే ప్రత్యామ్నాయం : సిపిఐ

ప్రజాశక్తి - ఒంగోలు సిటీ

ప్రజాస్వామ్య రక్షణకు వామపక్షాలే ప్రత్యామ్నాయమని సిపిఐ నేతలు తెలిపారు. సిపిఐ రాష్ట్ర 28వ మహాసభలు సోమవారం రాత్రితో విజయవంతంగా ముగిశాయి. ఒంగోలులోని ఎస్‌జివిఎస్ కళ్యాణ మండపంలోని కామ్రేడ్ పూల సుబ్బయ్య సభా ప్రాంగణం మహాసభలు నిర్వహించారు. ఆదివారం సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె. రామకష్ణ మహాసభలను ప్రారంభించారు. రెండో రోజు కార్యక్రమాలకు సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి. రాజా, జాతీయ కార్యదర్శి కె.నారాయణ, తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనమనేని సాంబశివరావు ముఖ్య అతిథులు హాజరయ్యారు. మహాసభలలో మొత్తం 67 తీర్మానాలు ఏకగ్రీవంగా ఆమోదించారు.

ఆంధ్ర ప్రదేశ్‌లో సిపిఐ ఉద్యమ చరిత్ర పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న జాతీయ ప్రధాన కార్యదర్శి డి. రాజా

రాజ్యాంగాన్ని కాపాడాలి : రాజా

సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి. రాజా మాట్లాడుతూ దేశ ప్రజాస్వామ్యం తీవ్రమైన ప్రమాదంలో ఉందని హెచ్చరించారు. బిజెపి ప్రభుత్వం రాజ్యాంగాన్ని తుంగలో తొక్కి మతోన్మాదాన్ని పెంచుతూ, ప్రజాస్వామ్య సంస్థలను నిర్వీర్యం చేస్తోందని విమర్శించారు. ఉపరాష్ట్రపతిని తొలగించిన రాజకీయ కారణాలు ఏమిటో కేంద్ర ప్రభుత్వం చెప్పాలన్నారు. ఎన్నికల కమిషన్‌ను బిజెపి తన ఆధీనంలోకి తీసుకొని ఓటు హక్కును భంగం కలిగిస్తున్నదని మండిపడ్డారు.ఆంధ్రప్రదేశ్‌లో చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్‌లు బిజెపి బాటలో నడుస్తూ ప్రజా సమస్యలను పక్కనబెట్టారని విమర్శించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఐ అన్నిచోట్లా పోటీ చేస్తుందని తెలిపారు. సిపిఐ జాతీయ కార్యదర్శి కె. నారాయణ మాట్లాడుతూ అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌కు మోడీ దాసోహం అవుతున్నారని విమర్శించారు. ఆర్‌ఎస్‌ఎస్ ఆదేశాలకు అనుగుణంగా దేశ పాలన సాగుతుందన్నారు. రాజ్యాంగ విరుద్ధంగా జాతీయ సంపదను కార్పొరేట్లకు అప్పగిస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో చంద్రబాబు, పవన్ కల్యాణ్‌లు బిజెపితో జట్టు కట్టి రాష్ట్రానికి ఏం సాధించారో చెప్పాలన్నారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె. రామకష్ణ మాట్లాడుతూ గహ స్థలాల సాధన కోసం రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఉద్యమం చేపడతామని ప్రకటించారు. గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు, పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్ల భూమిని కేటాయించి, ఇంటి నిర్మాణానికి రూ. 5 లక్షల సాయం అందించాలని డిమాండ్ చేశారు. సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనమనేని సాంబశివరావు మాట్లాడుతూ మానవాళి ఉన్నంతకాలం కమ్యూనిజం బతికే ఉంటుందనిపేర్కొన్నారు.

రైతు వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న ప్రభుత్వాలు

రైతు సంఘం జిల్లా నేతలు

ప్రజాశక్తి-నాగులుప్పలపాడు

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దేశ ప్రజలకు అన్నం పెట్టే రైతులను వ్యవసాయానికి దూరం చేసేవిధంగా, కార్పొరేట్‌లకు భూములు కట్టబెట్టే విధానాలను అవలంబిస్తున్నాయని రైతు సంఘం జిల్లా అద్యక్ష కార్యదర్శులు జె. జయంతిబాబు ,పమిడి వెంకట్రావు విమర్శించారు. నాగులుప్పలపాడులో రైతు సంఘం మండల 4వ సభ సోమవారం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పరిశ్రమల పేరుతో రాష్ట్రంలో వేలాది ఎకరాలు కార్పొరేట్ లకు దారాదత్తం చేశారని విమర్శించారు ఆ భూముల్లో ఎక్కడా ఒక్క ప్యాక్టరీ కూడా స్థాపించిన దాఖలాలు లేవన్నారు ఆ భూములను కార్పొరేట్ సంస్థలు బ్యాంకుల్లో తనఖా పెట్టి రణాలు పొంది వ్యాపారాలు చేస్తున్నట్లు తెలిపారు. వారు అప్పుగా తీసుకున్న వేలాది కోట్లలాది రూపాయలను మాఫీ చేస్తుందని విమర్శించారు రైతులను ఒకసారి మాఫీ చేసి వ్యవసాయాన్ని కాపాడాలని రైతు సంఘాలు కోరుతున్నపట్టికీ ఆదిశగా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు ఈ ఏడాది కంపెనీల ప్రోత్సహంతో ఎక్కువ మంది రైతులు బర్లీ పొగాకు సాగు చేసినట్లు తెలిపారు. తీరా పంట చేతికి వచ్చిన తర్వాత కంపెనీలు కొనగోలు చేయలేదన్నారు.

మాట్లాడుతున్న రైతు సంఘం జిల్లా కార్యదర్శి పమిడి వెంకట్రావు

రైతుసంఘాల ఆందోళన ఫలితంగా ప్రభుత్వం మార్క్‌ఫెడ్ ద్వారా పొగాకు కొనుగోలు చేయించినట్లు తెలిపారు. అది కూడా కొంతమందికి సంబంధించిన పొగాకునే కొనుగోలు చేసినట్లు తెలిపారు. వర్జీనియా లోగ్రేడ్ ను టన్ను రూ. 20 వేలకు కొనుగోలు చేయాలన్నారు. మాగాణి సాగు గిట్టబాటు కాక రైతులు వ్యవసాయం చేసేందుకు ముందకు రాక ధాన్యం ఉత్పత్తి గణనీయంగా తగ్గినట్లు తెలిపారు. ఫలితంగా తిండిగింజలు కొరత ఏర్పడిందన్నారు రానున్న కాలంలో తిండిగింజలు దొరక్క ఆకలి చావులు ప్రబలే ప్రమాదం ఉందన్నారు ఇప్పటికైనా ప్రభుత్వం పునరాలోచించి ఒక్కపర్యాయం రైతుల బకాయిలను రద్దు చేసి వ్యవసాయాన్ని రంగాన్ని కాపాడాలన్నారు. అనంతరం మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు అధ్యక్ష కార్యదర్శులుగా టి.శ్రీకాంత్, రావెళ్ళ వెంకట్రావు, మెంబర్లుగా దాస ఆంజనేయులు, పి.హనుమంతరావు, పి.జనార్ధన్ ,పాలపర్తి యోనా, చుండూరి శ్రీరామ్మూర్తి , జట్టి హజరత్తయ్య , జె.సుబ్బారెడ్డి,కాకాని సుబ్బారావు, గడ్డం ఏలియ్య , గాదె నాగేశ్వరరావు, నార్నె చెంచయ్య, మారెళ్ళ వెంకట్రావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సభలో వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

కలెక్టరేట్ ఎదుట రజక వృత్తిదారుల ధర్నా

ప్రజాశక్తి - ఒంగోలు సిటీ

రజక వృత్తిదారులకు ఇల్లు, ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని లేకుంటే ఆందోళన ఉధృతం చేస్తామని ఆ సంఘ నేతలు హెచ్చరించారు. జిల్లాలోని వత్తిదారులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం జిల్లా రజక వృత్తిదారుల సంఘం ఆధ్వర్యంలో ఒంగోలు కలెక్టరేట్ ఎదుట సోమవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు టంగుటూరి రాము, రాయల మాలకొండయ్య మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో వత్తులు అంతరించి పోయినట్లు తెలిపారు. దీంతో రజక వత్తిదారులు పట్టణాలకు వలసలు వెళ్లి అపార్ట్మెంట్ వాచ్మెన్లుగా, ఇంటి పనివారిగా, ఇస్త్రీదారులుగా, బిల్డింగ్ వర్కర్లుగా పనులు చేసుకుంటూ అద్దె ఇళ్లలో ఇరుకు గదుల్లో జీవనం సాగిస్తున్నట్లు తెలిపారు. ఒంగోలులో ఇళ్ల స్థలాలు లేక ఇబ్బందులు పడుతున్న రజకుల సంఖ్య 250 మందికి పైగానే ఉందన్నారు.

ధర్నా నిర్వహిసున్న నాయకులు, రజక వృత్తి దారులు

వీరి జాబితాను స్థానిక ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ కు ఇప్పటికే అందజేసినట్లు తెలిపారు. ఎన్నికల హామీలో ఇచ్చినట్లుగా 50 ఏళ్లు నిండిన ప్రతి రజక వృత్తిదారునికి పింఛను మంజూరు చేయాలన్నారు. ఎస్‌సి, ఎస్‌టి అట్రాసిటీ చట్టం తరహాలో రజకులకు సామాజిక రక్షణ చట్టం అమలు చేయాలన్నారు. రజకులకు కేటాయించిన చెరువుల కుంటలపై హక్కులు కల్పిస్తూ జీవో నం 343 అమలు చేయాలన్నారు. తెలంగాణలో మాదిరిగా ఆంధ్రప్రదేశ్ లోనూ ల్యాండ్రీ వత్తిదారులకు నెలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇవ్వాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంస్థల్లో ధోబీ నిర్వహణ కాంట్రాక్టులను రజకులకే కేటాయించి, ధోబీ పోస్టులను రజక యువతతో భర్తీ చేయాలన్నారు. అపార్ట్మెంట్ వాచ్మెన్లకు కనీస వేతన చట్టం ప్రకారం నెలకు రూ.18,000 చెల్లించాలని వారు కోరారు.జీవో నం ప్రకారం ప్రతి మూడు నెలలకొకసారి కలెక్టర్ ఆధ్వర్యంలో రజక సలహా మండలి సమావేశాలు న్విహించాలన్నారు. ధర్నాకు సిఐటియు జిల్లా కార్యదర్శి ఎం.రమేష్, నగర కమిటీ నాయకుడు జి.రమేష్ సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ఆవుల మంద రమణమ్మ, వెంకట కష్ణయ్య, చీమకుర్తి కోటేశ్వరరావు, సహాయ కార్యదర్శి సిహెచ్.కొండయ్య, యోగమ్మ, అపార్ట్మెంట్ కం ఇస్త్రీదారుల సంఘం ప్రధాన కార్యదర్శి మంచికలపాటి శ్రీనివాసులు, బొప్పరాజు హరిబాబు, కమిటీ సభ్యులు గుర్రపుసాల శ్రీనివాసులు, అన్నవరపు నాగేశ్వరరావు, బూచిరాజు నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

దుకాణాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్

వస్త్ర దుకాణం ప్రారంభం

ప్రజాశక్తి- కొత్తపట్నం

కొత్తపట్నం గ్రామంలోని ఈతముక్కల రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీలక్ష్మి యూత్ బ్రాండ్ కార్నర్ దుస్తుల దుకాణాన్ని ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దుస్తుల దుకాణాన్ని షాపింగ్ మాల్ స్థాయిలో ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందన్నారు. చిన్నపిల్లలు నుంచి పెద్దవారికి వరకూ అన్ని రకాల దుస్తులు తమ దుకాణంలో అందుబాటులో ఉన్నట్లు నిర్వాహకులు పురిని వల్లూరయ్య తెలిపారు. ఒంగోలు శ్రీరామ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ డైరెక్టర్ చాపల వంశీకృష్ణ మాట్లాడుతూ కొత్తపట్నంలో ఇలాంటి దుస్తులు దుకాణాన్ని ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. మారుమూల ప్రాంతమైన కొత్తపట్నంలో దుకాణాన్ని ఏర్పాటు చేసిన పురిని వల్లూరయ్యకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ద్వారపాకుల శ్రీను, సుబ్బారెడ్డి, బాలాజీ, పురిని శివ, పురిని నాంచార్లు, యూత్ అధ్యక్షుడు పిన్ని దేవప్రసాద్, జాలరాం, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

'పేస్'లో వర్క్‌షాపు

ప్రజాశక్తి-టంగుటూరు

పేస్ ఇంజినీరింగ్ కళాశాలలో న్యూరల్ నెట్‌వర్క్ జనరేటర్ కోసం ఎఐ-ఎంఎల్ అల్గోరిథంలను ఉపయోగించి సెమీకండక్టర్ డిజైన్, ఎమర్జింగ్ రీసెర్చ్ ఏరియా పై మూడు రోజుల వర్క్‌పాపు నిర్వహించారు. ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్ విభాగం ఆధ్వర్యంలో ఈ వర్క్‌షాపు నిర్వహించారు. వర్క్‌షాపును అఖిల భారతి విద్య సాంకేతిక విద్య మండలి (ఎఐసిటి) ద్వారా పర్యవేక్షించారు. రిసోర్స్ పర్సన్‌గా వివిధ కళాశాలల్లో రీసెర్చ్ అనుభవం కలిగిన ప్రొఫెసర్లు , అసోసియేట్ ప్రొఫెసర్లు, ఐఇఇఇ సీనియర్ మెంబర్లు వ్యవహరించారు. పరిశ్రమలు నూతన ఆవిష్కరణలను ఎలా అన్వయించుకుంటున్నాయో, వాటి వద్ధిని ఎలా ప్రోత్సహిస్తున్నాయనే విషయాలను కేస్ స్టడీస్‌గా వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ అండ్ కరెస్పాండెంట్ డాక్టర్ మద్దిశెట్టి శ్రీధర్, ప్రిన్సిపల్ డాక్టర్ జివికె. మూర్తి, డీన్ అకాడమిక్స్ సివి.సుబ్బారావు, డీన్ ఆఫ్ స్టూడెంట్ అఫ్ఫైర్స్ డాక్టర్ ఆర్.వీరాంజనేయులు, డీన్ ఆఫ్ ట్రైనింగ్ అండ్ ప్లేస్‌మెంట్ రూపా అక్కేష్, వర్కుషాప్ కోఆర్డినేటర్. ఇసిఇ విభాగాధిపతి డాక్టర్ ఎం అప్పారావు, కో కోఆర్డినేటర్ డాక్టర్ జి. ఎర్న్ , అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి కి వార్షికోత్సవ శుభాకాంక్షలు..
సమాజం లో జరిగే ప్రతి సంఘటన ను రెండో కోణంలో
విశ్లేషిస్తూ... తన దైన శైలిలో ప్రత్యామ్నాయాలను ప్రతి పాదిస్తూ..
ప్రజల తోడ్పాటే ఆర్థిక శక్తిగా.. ప్రజా సమస్యలకు వేదికగా..
ప్రతి అక్షరం ప్రజల పక్షం నినాదంతో అక్షరం సమరం సాగిస్తూ..
45వ వసంతం లో అడుగెడిన ప్రజాశక్తి కి పాత్రికేయ బృందానికి
శుభాకాంక్షలు.
అంగన్వాడీ టీచర్స్ మరియు ఆయాలు
పంగులూరు సెక్టార్

విద్యార్థులు లక్ష్యసాధనకు కృషి చేయాలి: కలెక్టర్

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

ప్రతి విద్యార్థి ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకుని ఆ లక్ష్య సాధనకు కృషి చేసి సమాజంలో ఆదర్శంగా నిలవాలని కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా విద్యార్థులకు సూచించారు. ఒంగోలులోని ప్రభుత్వ సాంఘిక సంక్షేమ కళాశాల బాలికల వసతి గృహం 2, 3 విద్యార్థులను జేడి శీలం పరివర్తన భవనంలోకి మార్చే కార్యక్రమాన్ని ఆమె సోమవారం ప్రారభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వసతి గృహం 2, 3కు సంబంధించి రూ.5.12 కోట్ల డిఎంఎఫ్ నిధులతో అదనపు గదుల నిర్మాణం చేపడుతున్న నేపథ్యంలో విద్యార్థులకు అసౌకర్యం కలగకుండా ఈ భవనంలోకి మార్చామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యా రంగానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తూ పేద విద్యార్థుల భవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకొని సంక్షేమ వసతి గృహాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. జిల్లాలో 38వసతి గృహాల్లో మౌలిక సదుపాయాల కల్పనలో భాగంగా మరమతు పనులు చేపట్టేందుకు రూ.13 కోట్లు మంజూరు చేశామన్నారు. డిఎంఎఫ్ నిధుల నుండి కూడా

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ తమీమ్ అన్సారియా

రూ.19 కోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు. సంబంధిత మరమ్మతు పనులు ముమ్మరంగా జరుగుతున్నాయన్నారు. జిల్లాలో బాల్య వివాహాలు నివారించడానికి పేద విద్యార్థులు చదువుపై శ్రద్ధ పెట్టేలా సంక్షేమ వసతి గృహాలలో మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి సారించామన్నారు. సాంఘిక సంక్షేమ శాఖ డిడి ఎం లక్ష్మా నాయక్ మాట్లాడుతూ రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి జిల్లా వాసి కావటంతో సంక్షేమ వసతి గృహాలపై ప్రత్యేక దృష్టి సారించి మరమ్మతు పనులకు రూ.19.62 కోట్ల డిఎంఎఫ్ నిధులు మంజూరు చేశారన్నారు. ఇందులో ఒంగోలులోని ప్రభుత్వ సాంఘిక సంక్షేమ కళాశాల బాలికల వసతి గృహం 1కు రూ.6.15 కోట్లు, బాలికల వసతి గృహం 2, 3లకు రూ.5.12 కోట్లు, ఎస్ఎస్ పాడు సాంఘిక సంక్షేమ బాలుర వసతి గృహానికి రూ.2కోట్లు, చీమకుర్తిలోని బాలికల సాంఘిక సంక్షేమ వసతి గృహానికి రూ.2 కోట్లు, ఒంగోలు సాంఘిక సంక్షేమ శాఖ బాలుర వసతి గృహానికి రూ.3కోట్లు, పివిఆర్ హై స్కూల్‌లోని అదనపు గదుల నిర్మాణానికి రూ.75లక్షలు, పరివర్తన భవన్ మరమ్మతు పనులకు రూ.60లక్షలతో పనులు చేపడుతున్నట్లు వివరించారు. ఒంగోలు మున్సిపల్ కమిషనర్ ఎం వెంకటేశ్వర రావు మాట్లాడుతూ సంక్షేమ వసతి గృహాల్లో విద్యను అభ్యసించేవారు పేద, మధ్యతరగతి నుండి వచ్చిన వారేనని, విద్య ఒక్కటే అభివృద్ధికి సోపానమన్నారు. పేదరికం, ఇంట్లో సమస్యలు అన్నింటికీ పరిష్కారం చదువు ఒక్కటేనని అన్నారు. ప్రతి విద్యార్థి ఈ విషయాలను దృష్టిలో పెట్టుకొని బాగా చదువుకుని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని అన్నారు.

పొగాకు కొనుగోళ్లలో సమతుల్యం పాటించండి

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

పొగాకు కొనుగోళ్లలో సమతుల్యం పాటించాలని కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా స్పష్టం చేశారు. జిల్లాలో పొగాకు కొనుగోళ్లపై బోర్డు రీజనల్ మేనేజర్ ఎస్ రామారావు, ఐటిసి మార్కెటింగ్ మేనేజర్ రాజుదొరైలతో సోమవారం తన కార్యాలయంలో చర్చించారు. కొనుగోళ్లకు సంబంధించి పొగాకు కంపెనీలు ఇచ్చిన ముందస్తు రిక్వైర్మెంట్స్, జిల్లాలో పొగాకు ఉత్పత్తి, ఇప్పటివరకు కొనుగోలు, బ్యాలెన్స్ వివరాలపై ఆరా తీశారు. లో గ్రేడు పొగాకును ఎక్కువగా తిరస్కరిస్తున్నట్లు (నో బిడ్) వార్తలు వస్తున్నాయన్నారు. అన్ని రకాల ఉత్పత్తులను కంపెనీలు కొనుగోలు చేసేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఆ దిశగా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లాలని ఐటిసి మార్కెటింగ్ మేనేజర్‌కు కలెక్టర్ సూచించారు.

సొసైటీ అధ్యక్షునిగా ప్రమాణం చేస్తున్న నాగార్జున

రైతు సంక్షేమానికి సొసైటీలు కృషి

ప్రజాశక్తి - మార్టూరు రూరల్

రైతు సంక్షేమానికి సొసైటీలు కృషి చేయాలని ఎఒ రామినేని లావణ్య అన్నారు. మండలంలోని కొలలపూడి సొసైటీ అధ్యక్షుడు తాటి నాగార్జున ప్రమాణ స్వీకార సభలో ఆమె మాట్లాడారు. సొసైటీల ద్వారా రైతులకు రుణాలు, ఎరువులు, పురుగు మందులు పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. అధ్యక్షులు నాగార్జున, యడవల్లి ఆదినారాయణ, మెట్టెల నాగేశ్వరరావుతో సొసైటీ సిబ్బంది సైదులు ప్రమాణ స్వీకారం చేయించారు. ఫీల్డ్ ఆఫీసర్ ఏల్చూరి శ్రీనివాసరావు, టిడిపి మండల అధ్యక్షుడు తాటి నాగేశ్వరరావు, కండిమల్ల కొండలరావు, వసంతరావు, చిన్న, వెంగమాంబ పాల్గొన్నారు.

లైసెన్స్ లేకుండా వాహనాలు నడపొద్దు

ప్రజాశక్తి - పర్చూరు

డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడప రాదని, అలా నడిపే వారిపై చర్యలు తీసుకుంటామని ఎస్ఐ జివి చౌదరి తెలిపారు. స్థానిక వై జంక్షన్ వద్ద వాహన తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ద్విచక్ర వాహన దారులు హెల్మెట్ ధరించాలని చెప్పారు. కార్లలో సీటు బెల్టు ధరించాలని చెప్పారు. మైనర్లకు వాహనాలు ఇస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని చెప్పారు. వాహనాల్లో అన్ని రకాల పత్రాలు అందుబాటులో ఉండాలని చెప్పారు. నిషేధిత పదార్థాలు రవాణా చేస్తే శిక్షార్హులౌతారని చెప్పారు. తనిఖీల్లో ట్రైనీ ఎస్ఐ గోపి పాల్గొన్నారు.

28న పాదయాత్ర

ప్రజాశక్తి - యద్దనపూడి

మార్టూరు, యద్దనపూడి మండలాల్లో ఈనెల 28న రాజ్యాంగ పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు, ఆర్‌పిఐ రాష్ట్ర అధ్యక్షులు దాసరి చెన్నకేశవులు చేపట్టిన ఆత్మీయ సమావేశం, పాదయాత్ర జరుగుతుందని అంబేద్కర్ జ్ఞాన సొసైటీ అధ్యక్షులు మైలా చిన నాగేశ్వరరావు తెలిపారు. మండలంలోని తనుబొద్దివారి పాలెంలో యువకులతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుకు వ్యతిరేకంగా రిజర్వేషన్ అమలు విధానంలో 59 కులాలున్న ఎస్సీల్లో ఒక సామాజిక వర్గానికి అన్యాయం జరుగుతుందని అన్నారు. జరుగుతున్న అన్యాయాన్ని వ్యతిరేకించాలని అన్నారు.

చిన్నగంజాం : మండలంలోని రాజుబంగారుపాలెం ఉన్నత పాఠశాల్లో డ్రగ్స్ పట్ల సోమవారం అవగాహన కల్పించారు. చైల్డ్ ఫండ్ ఇండియా లింకా వర్కర్ స్కీం ప్రతినిధి విజయశాంతి మాట్లాడారు. ఎపి ఎయిడ్స్ నివారణ, నియంత్రణ ఆధ్వర్యంలో కలెక్టర్ ఆదేశాల మేరకు క్షేత్రస్థాయిలో ఎయిడ్స్, హెచ్ఐవి, డ్రగ్స్‌పై అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు. సరైన జాగ్రత్తలు తీసుకోకపోతే ప్రబలే సుఖ వ్యాధుల విషయాలపై క్షుణ్ణంగా వివరించారు. కార్యక్రమంలో హెచ్ఎం ఆర్ హనుమంతరావు పాల్గొన్నారు.

అర్జీల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

పిజిఆర్ఎస్‌లో వచ్చిన అర్జీల పరిష్కారంపై సంబంధిత జిల్లా అధికారులు ప్రత్యేక దృష్టి సారించి నాణ్యతతో త్వరితగతిన పరిష్కారించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఎ తమీమ్ అన్సారియా అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్‌లోని మీ కోసం సమావేశ మందిరంలో నిర్వహించిన 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక' (పిజిఆర్ఎస్)లో ఆమె సంయుక్త కలెక్టర్ ఆర్ గోపాల కృష్ణ, డిఆర్ఓ బి చిన ఓబులేసుతో కలసి పాల్గొని ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రీవెన్స్ కార్యక్రమానికి అత్యధిక ప్రాధాన్యం ఇస్తుందని అన్నారు.

ఫోక్సో కేసు జాప్యంపై బిసి నేతల ఫిర్యాదు

ఫోక్సో కేసు జాప్యంపై ప్రజా ఫిర్యాదుల విజ్ఞప్తుల వేదికలో బిసి నేతలు పోటికలపూడి జయరాం, బంక చిరంజీవిలు ఫిర్యాదు చేశారు. విద్యార్థినిని లైంగికంగా వేధించిన పిడి హజరత్తయ్యను కేవలం సస్పెండ్ మాత్రమే చేశారని, సింగరాయకొండ ఎస్ఐ ఫోక్సో కేసును తీసుకోలేదని, అరెస్టు చేయించాలని డిమాండ్ చేశారు. ఊళ్ళపాలెం జడ్పీ హైస్కూల్ పిడిపై ఒకటి రెండు రోజుల్లో పోలీసులకు ఫిర్యాదు చేస్తామని డిఈఓ కిరణ్ కుమార్ హామీ ఇచ్చారని అన్నారు. స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు శ్రీధర్‌రెడ్డి, పార్థసారథి, కుమార్, జాన్సన్ పాల్గొన్నారు.

నేత్రదాన పక్షోత్సవాలు జయప్రదం చేయండి

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

ఈనెల 25 నుంచి సెప్టెంబర్ 8వరకు జరిగే నేత్రదాన పక్షోత్సవాలు జయప్రదం చేయాలని కలెక్టర్ ఎ తమీమ్ అన్సారియా కోరారు. స్థానిక ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక వద్ద సోమవారం నేత్రదాన పక్షోత్సవాల పోస్టర్ ఆవిష్కరించారు. నేత్రదానం చేయండి, ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించండి అనే నినాదంతో కార్యక్రమం నిర్వహించాలని సూచించారు. నేత్రదానాన్ని కుటుంబపు సంప్రదాయంగా చేసుకోవాలని, అత్యంత ప్రేమ పాత్రులైన వారి కళ్లను దానం చేయాలన్నారు. వీటిని దానం చేయడానికి వయసుకి సంబంధించి ఎటువంటి పరిమితులు లేవని తెలిపారు. నేత్రదాన ఉద్యమంలో పాల్గొన్నాలన్నారు. మీ దగ్గర వ్యక్తి, లేదా పరిచయస్థులు ఎవరైన మరణిస్తే వెంటనే కంటి బ్యాంక్‌కి ఫోన్ చేయాలన్నారు. చుట్టు పక్కల ఎవరైనా వ్యక్తి చనిపోతే ఆ వ్యక్తి కుటుంబ సభ్యులను నేత్రదానం చేసేలా ప్రోత్సహించాలని అన్నారు. నేత్రదానంపై, ప్రతి వీధిలో, ప్రతి ఊరిలో, ప్రతి సమాజ సంక్షేమ సమితిలో ప్రచారం చేయాలన్నారు. కార్యక్రమంలో వైద్య, ఆరోగ్యశాఖ జిల్లా అధికారి డాక్టర్ టి వెంకటేశ్వర్లు, అంధత్వ నివారణ అధికారి డాక్టర్ నళిని పాల్గొన్నారు.

ఎరువుల దుకాణాల్లో విజిలెన్స్ తనిఖీలు

ప్రజాశక్తి - బట్టిప్రోలు

రైతులకు ఎరువులు ఎంఆర్పి ధరల కంటే అదనంగా విక్రయిస్తే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని విజిలెన్స్ ఎఒ సిహెచ్ ఆదినారాయణ హెచ్చరించారు. స్థానిక సోమశేఖర్ ఫర్టిలైజర్స్‌లో విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ అధికారులు సోమవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఇందులో ఎఒ బి బ్రహ్మారెడ్డి, సిఐ కె చంద్రశేఖర్ తనిఖీలు నిర్వహించారు.

కారంచేడు : మండలంలో ఖరీఫ్ సీజన్‌లో వరి పంటకు అవసరమైన ఎరువులు అందుబాటులో ఉన్నాయని ఎఒ కె నాగరాజు తెలిపారు. స్థానిక పిఎసిఎస్ పరిధిలోని ఎరువుల దుకాణాలు తనిఖీ చేశారు. కార్యక్రమంలో తహశీల్దారు జి నాగరాజు, పర్చూరు ఎడిఎ ప్రవీణ ఉన్నారు.

అమృతలూరు : ఎరువులు కృత్రిమ కొరత, యూరియా అక్రమ నిల్వలు వెలుగు చూస్తే కఠిన చర్యలు తప్పవని తహశీల్దారు నెహ్రూ బాబు హెచ్చరించారు. ఎరువుల సరఫరాపై ఎఒ ఎం హేమంత్ భరత్ కుమార్, తహశీల్దారు కె నెహ్రూబాబు, హెడ్ కానిస్టేబుల్ వెంకటకృష్ణ టీంగా ఎరువులు, పురుగు మందుల దుకాణాలపై తనిఖీలు చేశారు.

పర్చూరు : రైతులకు కాకుండా యూరియా బ్లాక్లో అమ్మితే ఎరువుల షాపుల డీలర్లపై కఠిన చర్యలు తీసుకుంటామని తహశీల్దారు బ్రహ్మయ్య తెలిపారు. స్థానిక మహాలక్ష్మి సీడ్స్ అండ్ ఫెర్టిలైజర్స్, గొట్టిపాటి రమణయ్య అండ్ కో, సతీష్ ట్రేడర్స్ ఎరువుల షాపులను తనిఖీ చేశారు. కార్యక్రమంలో ఎఒ భాస్కరరావు, ట్రైనీ ఎస్ఐ గోపి, విఆర్ఒ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

చెరుకుపల్లి : ఫెర్టిలైజర్స్ ఏన్ఫోర్స్ మెంట్ టీం ఎరువుల దుకాణాల్లో తనిఖీ చేశారు. రికార్డులు, గోడౌన్లలో ఎరువుల నిల్వలు పరిశీలించారు. కుంచాలవారిపాలెంలోని ఎన్ఎస్ఎల్ టెక్స్ టైల్స్ ఫ్యాక్టరీలో తనిఖీలు చేశారు. తహశీల్దారు సిహెచ్ పద్మావతి, ఎఒ ఎండి ఫారూఖ్, ఎఎస్ఐ శ్రీనివాసరావు మాట్లాడారు.

అద్దంకి : మండలంలో సమృద్ధిగా ఎరువులు అందుబాటులో ఉన్నాయని ఎఒ కొర్రపాటి వెంకటకృష్ణ తెలిపారు. ఎరువులపై రెవెన్యూ, పోలీసు, వ్యవసాయ అధికారులతో టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎరువులపై నిఘా ఏర్పాటు చేసి అధిక ధరలు, ఎరువులకు లింక్ పెట్టినా, వ్యవసాయేతర అవసరాలకు వాడినా కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

ఇంటర్వ్యూలు చేస్తున్న కంపెనీ ప్రతినిధులు

జాబ్ మేళాలో ఉద్యోగాలకు ఎంపిక

ప్రజాశక్తి - చీరాల

ఎపి నైపుణ్యాభివృద్ధి సంస్థ, ఉపాధి కార్యాలయం, జవహర్ నాలెడ్జ్ సెంటర్ ఆధ్వర్యంలో స్థానిక వైఎ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో జాబ్ మేళా సోమవారం నిర్వహించారు. జాబ్ మేళాకు 221 మంది అభ్యర్థులు హాజరుకాగా 68 మంది అభ్యర్థులు వివిధ కంపెనీల్లో ఉద్యోగాలకు ఎంపికయ్యారని నైపుణ్యాభివృద్ధి సంస్థ జిల్లా అధికారి పి ప్రణయ్, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్ మురళి తెలిపారు. కార్యక్రమంలో ఏపీఎస్ఎస్డీసీ జిల్లా ప్లేస్‌మెంట్ ఆఫీసర్ బి శ్రీనివాస్, యంగ్ ప్రొఫెషనల్ ఈ హారిక సౌగంధి, జెకెసి కో ఆర్డినేటర్ సాయి ప్రసన్న, మెంటార్ సుబ్బారెడ్డి, స్కిల్ హబ్ కో ఆర్డినేటర్ హారిక పాల్గొన్నారు.

జాతీయస్థాయిలో ప్రతిభ

ప్రజాశక్తి - నగరం

ఆగస్టు 21 నుండి 23 వరకు జమ్మూ అండ్ కాశ్మీర్‌లో నిర్వహించిన ఖేలో ఇండియా (వాటర్ ఫెస్టివల్) జాతీయ స్థాయిలో స్థానిక వెలగపూడి రామకృష్ణ స్మారక కళాశాల బిసిఎ తృతీయ సంవత్సరం విద్యార్థిని ఎన్ గాయత్రి కయాకింగ్ కానోయింగ్ (వాటర్ రేస్) లో అద్వితీయ ప్రతిభ కనపరచి ద్వితీయ స్థానం సాధించారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ అనగాని హరికృష్ణ, కళాశాల సెక్రటరీ అండ్ కరెస్పాండెంట్ వల్లభనేని బుచ్చయ్య చౌదరి, కళాశాల సూపర్డెంట్ పి అమరేష్‌రెడ్డి, కళాశాల ఫిజికల్ డైరెక్టర్ వి సాంబమూర్తి, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినీ, విద్యార్థులు అభినందనలు తెలిపారు.

పొగాకు సాగు చెయ్యొద్దు

ప్రజాశక్తి - సంతమాగులూరు

మండలంలోని రైతులు పొగాకు సాగు చేయొద్దని ఎఒ షేక్ సైదా తెలిపారు. స్థానిక వ్యవసాయ కార్యాలయంలో విఎఎలు, ఉద్యానవన సహాయకులు, ఎంపిఇఒలతో సోమవారం సమావేశం నిర్వహించారు.

ముండ్లమూరు : ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులను తినడం ద్వారా ఆరోగ్యం పొందవచ్చని తహశీల్దారు లక్ష్మీనారాయణ అన్నారు. స్థానిక తహశీల్దారు కార్యాలయం ఆవరణంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులతో సోమవారం స్టాల్ ఏర్పాటు చేశారు. ఎంపిడిఓ శ్రీదేవి, తహశీల్దారు లక్ష్మీనారాయణ, ఎఒ తిరుమలరావు సందర్శించారు. కూరగాయలు, ఆకుకూరలు కొనుగోలు చేశారు. భూమి ఆరోగ్యం మెరుగుపడుతుందని అన్నారు. రసాయన రహిత వ్యవసాయాన్ని ప్రోత్సహించడం వల్ల క్యాన్సర్, మధుమేహం వంటి జబ్బుల నుండి విముక్తి కలుగుతుందని అన్నారు. కార్యక్రమంలో ఎంపిడిఓ శ్రీదేవి, తహశీల్దారు ఆదినారాయణ, ఎంటి ప్రభాకర్ పాల్గొన్నారు.

పొగాకు సాగు నిషేధంపై కలెక్టర్ ఆదేశాలు పట్టవా?

- బర్లీ పొగాకు సాగు చేయొద్దన్న కలెక్టర్
- అయినా సాగు చేస్తున్న రైతులు
- పట్టించుకోని స్థానిక అధికారులు

ప్రజాశక్తి - పంగులూరు

ఈ సంవత్సరం జిల్లాలో బర్లి పొగాకు సాగు చేయవద్దని, ప్రత్యామ్నాయ పంటలు సాగు చేసుకోవాలని, ఎవరైనా అతిక్రమించి బర్లీ పొగాకు సాగు చేస్తే ఆ పొలాలు ధ్వంసం చేస్తామని కలెక్టర్ వెంకట మురళి ఇటీవల ఆదేశాలు జారీ చేశారు. అందుకు మండల స్థాయిలో అధికారులను బాధ్యులుగా పెట్టి రైతుల్లో అవగాహన కలిగించి, పొగనారు సాగు చేయకుండా చూడాలని ఆదేశించారు. అయితే మండలంలో మాత్రం రైతులు బర్లి పొగాకు నార్లు సిద్దం చేశారు. 20 ఎకరాల్లో వైట్ బర్లీ పొగాకు సాగు చేసినట్లు సమాచారం. గతేడాది ప్రవేట్ పొగాకు కంపెనీల మాటలు విని జిల్లాలో 90 వేల ఎకరాల్లో వైట్ బర్లీ, బ్లాక్ బర్లి పొగాకు సాగు చేశారు. 10.80 లక్షల క్వింటాళ్లు పొగాకు పండించారు. రైతుల చేతికి వచ్చే సమయానికి ప్రైవేట్ కంపెనీలు ముఖం చాటేశాయి. మొదట మంచి గిట్టుబాటు ధరకు పొగాకు కొంటామని చెప్పి నమ్మించిన కంపెనీలు రైతులను పట్టించుకోలేదు. దీంతో రైతులు పొగాకు కొనుగోలు జరక్క, కొనేవారు లేక, ఎవరు కొంటారో తెలియక, నాలుగు నెలల పాటు సతమతమైపోయారు. తెచ్చిన అప్పులు తీరక, అప్పుల వాళ్లకు ఏమి చెప్పాలో తెలియక,

రేణింగవరంలో బర్లీ పొగాకు నారు మళ్ళు పెట్టిన దృశ్యం

పిల్లల ఫీజులు చెల్లించటానికి డబ్బులు లేక, మళ్లీ సాగు చేసుకోవటానికి డబ్బులు లేక ఇబ్బందులు పడ్డారు. ఈ పరిస్థితుల్లో రైతు సంఘం, కౌలు రైతు సంఘం చేసిన పోరాట ఫలితంగా రాష్ట్ర ప్రభుత్వం పొగాకును మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు చేయడానికి ముందుకొచ్చింది. అయితే రైతుల దగ్గర ఉన్న పొగాకు కొనుగోలు చేసి భద్రపరచడానికి గోడౌన్ల సౌకర్యం తగినంతగా లేక, ఇప్పటికీ పూర్తిస్థాయిలో పొగాకు కొనుగోలు చేయలేకపోయారు. ఇప్పటికీ మండలంలో 10వేల క్వింటాళ్ల పొగాకు రైతులు దగ్గరే నిల్వ ఉంది. జిల్లాలో 50 వేల క్వింటాళ్ల వరకు రైతులు ఇళ్లవద్దే పొగాకు నిల్వలు ఉన్నాయనేది సమాచారం. ఈ పరిస్థితుల్లో రైతులు మళ్లీ ఈ ఏడాది బర్లి పొగాకు సాగు చేస్తే కొనుగోలు సమస్య తీవ్రంగా ఉంటుందని భావించి ప్రభుత్వం బర్లి పొగాకు సాగు నిలిపివేయాలని భావించింది. 15 రోజుల క్రితమే కలెక్టర్ వెంకట మురళి జిల్లాలో బర్లీ పొగాకు సాగు నిలుపుదల చేస్తూ జిఒ 740 తీసుకొచ్చారు. బర్లి పొగాకు సాగు నిలిపివేయాలని ఆదేశించారు. ఈ మేరకు మండల స్థాయి అధికారులకు ఉత్తర్వులు పంపారు. ఇందుకోసం మూడు అంచెల టాస్క్ ఫోర్స్ సాగు నిషేధం కోసం ఏర్పాటు చేసినట్లు తహశీల్దారు పి సింగారావు ప్రకటన చేశారు. పొగాకు నర్సరీలు పెడితే కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. అవసరమైతే పొగనారు మళ్ళను ధ్వంసం చేస్తామని ప్రకటించారు. అయితే రైతుల్లో మాత్రం ఈ ప్రకటన అంత ప్రభావం చూపినట్లు లేదు. కొంత మంది రైతులు ఎప్పటిలాగే పొగనారు మళ్ల సాగు చేశారు. రేణింగవరంలో 20 ఎకరాల్లో పొగనారు మళ్ల సాగు చేసినట్టు తెలిసింది. ప్రైవేట్ పొగాకు కంపెనీల వాళ్లు రైతులను ప్రోత్సహించి పొగనారు మళ్ళు పెట్టిస్తున్నారు. రూ.వేలల్లో ఖర్చుపెట్టి నారు వాళ్ళు పెట్టారు. వీటి పెంపుదలకు నిరంతరం పనిచేస్తున్నారు. ఈ విషయం అధికారుల దృష్టికి వెళ్లినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు. యదేచ్ఛగా పొగనారు మళ్లను సాగు చేస్తున్నారు. అధికారులు చర్యలు తీసుకోకపోవడంతో మరి కొంత మంది నారుమళ్ల సాగు చేసుకునేందుకు సిద్ధం అవుతున్నట్లు తెలుస్తుంది. ఇప్పుడు సాగుచేసిన 20 ఎకరాల పొగనారు సుమారు వెయ్యి ఎకరాలకు సరిపోతుందని రైతులు అంటున్నారు. కలెక్టర్ ఆదేశాలు కిందిస్థాయి అధికారులు అమలు లేకపోవడం పట్ల పలువురు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. రైతులు పొగాకు పండిస్తే ప్రభుత్వం కొనుగోలు చేయించకపోతే రైతులు భారీగా నష్టపోవాల్సి వస్తుందని, ఇప్పుడే కఠిన చర్యలు తీసుకొని నారు మళ్లను నిలిపివేస్తే మంచిదని పలువురు భావిస్తున్నారు.

ఒత్తిడి తగ్గించుకోవాలి

ప్రజాశక్తి-టంగుటూరు

పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు, విద్యార్థుల హాజరును పర్యవేక్షణ చేయాలని, మానసిక ఒత్తిడిని తగ్గించుకోవాలని టంగుటూరు ఎంఇఒ-1 సిహెచ్. ఆనందరావు, ఎంఇఒ-2మ తన్నీరు బాలాజీ తెలిపారు. స్థానిక ఎంఆర్‌సి కార్యాలయంలో ప్రధానోపాధ్యాయులతో సోమవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా హైదరాబాద్‌కు చెందిన ప్రముఖ కౌన్సెలింగ్ సైకాలజిస్ట్ డాక్టర్ బి.శ్రీధర్, ప్రధానోపాధ్యాయులు తమ వత్తిలో మానసిక ఒత్తిడిని ఎలా తగ్గించుకోవాలి అనే అంశంపై అవగాహన కలిగించారు. వత్తిడి రకాలు, వత్తిడిలో ఉన్నప్పుడు కలిగే స్వల్ప కాలిక, దీర్ఘ కాలిక లక్షణాలు, అనర్థాలు, వత్తిడిని ఎలా అధిగమించాలి అనే విషయాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రాంబాబు, చలపతిరావు, అరుణ, రమణయ్య, సుధాకరరావు, పూర్ణ, దామచర్ల శ్రీధర్, శ్రీదేవి , రజనీ , విజయ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు అవగాహన

ప్రజాశక్తి-శింగరాయకొండ

మదర్ ల్యాండ్ సొసైటీ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యం హెచ్ఐవి, ఎయిడ్స్, మత్తు పదార్థాల నిర్మూలనపై అవగాహన కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ, జిల్లా ఎయిడ్స్ ప్రెవెన్షన్ కంట్రోలు యూనిట్ సహకారంతో మదర్ ల్యాండ్ సొసైటీ స్వచంద సంస్థ ఆధ్వర్యంలో స్థానిక గవర్నమెంట్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల మరియు జూనియర్ కళాశాలలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాజెక్ట్ మేనేజర్ రమేష్ బాబు మాట్లాడుతూ హెచ్ఐవి, ఎయిడ్స్, యువత మత్తు పదార్థాలు యువత భవిష్యత్తు మీద ప్రభావం చూపుతుందన్నారు. కార్యక్రమంలో ప్రాజెక్ట్ మేనేజర్ పి.రమేష్, బాబు, ఒఆర్ డబ్ల్యు నాగమణి, పిఇ శేషమ్మ, ఎంఇఒ, హెడ్ మాస్టర్ కత్తి శ్రీనివాసరావు, పీడీ మాల్యాద్రి, కళాశాల ప్రిన్సిపల్ ఎం.సౌజన్య, కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

నాగులుప్పలపాడు : సైబర్ నేరాల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని ఒంగోలు రూరల్ సిఐ శ్రీకాంత్ బాబు తెలిపారు. మండలపరిధిలోని ఉప్పుగుండూరు జిల్లాపరిషత్ హైస్కూల్‌లో ఎస్ఐ రజియా సల్తానా ఆధ్వర్యంలో సైబర్‌నేరాలు, మత్తుపదార్థాల నియంత్రణ, మహిళలు, బాలికలపై జరుగుతున్న నేరాల నియంత్రణపై సోమవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సు సరస్వతి, ఆక్స్‌ఫర్డ్, ఆర్‌వివి హైస్కూల్, కళాశాల విద్యార్థులు హాజరయ్యారు. కార్యక్రమంలో ఆయాపాఠశాలల కరస్పాండెంట్లు, హెచ్‌ఎంలు, ప్రిన్సిపల్స్ నాగభూషణం, రంగనాయకులు, ఇన్‌ఛార్జి హెచ్ఎం కష్ణవేణి, జాలాది రాంబాబు, సత్యనారాయణ పాల్గొన్నారు.

ఆటో కార్మికుల ఉపాధిపై దెబ్బకొట్టొద్దు

ప్రజాశక్తి - బాపట్ల

ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణంతో ఆటో డ్రైవర్ల ఉపాధికి గొడ్డలిపెట్టుగా మారిందని కార్మిక శక్తి ఆటో యూనియన్ జిల్లా అధ్యక్షులు గొలపల పూర్ణచంద్రరావు అన్నారు. పట్టణంలోని అంబేద్కర్ సర్కిల్ నుండి కలెక్టరేట్ వరకు ఆటో కార్మికులు, డ్రైవర్లు సోమవారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం సూపర్ సిక్స్‌లో భాగంగా ప్రవేశపెట్టిన స్త్రీ శక్తి పథకం మహిళలకు బస్సుల్లో ఉచిత ప్రయాణాన్ని స్వాగతిస్తున్నామని, అయితే మహిళల ఉచిత ప్రయాణం ఆటో కార్మికుల ఉపాధిపై కోలుకోలేని దెబ్బపడిందని అన్నారు. ప్రభుత్వమే ఆటో కార్మికులకు ఉపాధి అవకాశాలు మెరుగుపర్చే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. రోజంతా కష్టపడినా ఆయిల్ ఖర్చులకు కూడా ఆటో బడుగలు రావడం లేదన్నారు. ఈ దశలో అప్పులు చేసి కొనుగోలు చేసిన ఆటోలకు ప్రతి నెల కిస్తీలు చెల్లింలేక

బాపట్లలో ర్యాలీ నిర్వహిస్తున్న ఆటో కార్మికులు

ఆర్థిక భారంగా మారిందన్నారు. పరిస్థితి ఇదే విధంగా కొనసాగితే ఆటో డ్రైవర్లు అప్పుల పాలై ఆత్మహత్యలకు పాల్పడాల్సి వస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం సత్వరమే ఆటో కార్మికుల ఉపాధికి ప్రత్యేక ప్రణాళిక రూపొందించి ఆదుకోకపోతే ఉద్యమాన్ని మరింత బలోపేతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం కలెక్టరుకు వినతిపత్రం అందజేశారు.

పేలిన టాటా మ్యాజిక్ ఆయిల్ ట్యాంక్

- ముగ్గురు విద్యార్థులకు గాయాలు
- పాఠశాల వాహనంలో ఘటన

ప్రజాశక్తి - చెరుకుపల్లి

మండంలోని పొన్నపల్లి హెూలీయర్ వరల్డ్ స్కూలుకు చెందిన టాటా మ్యాజిక్ వాహనం కూలెంట్ ఆయిల్ ట్యాంక్ పేలడంతో ముగ్గురు విద్యార్థులు గాయపడ్డ ఘటన సోమవారం జరిగింది. పాఠశాలకు చెందిన టాటా మ్యాజిక్ వాహనం చెరుకుపల్లి నుండి విద్యార్థులతో వెళుతుండగా ఒక్కసారిగా ఇంజన్ కూలంట్ ఆయిల్ ట్యాంకు పగిలి విద్యార్థుల మీద పడింది. వాహనంలో ఉన్న ముగ్గురు విద్యార్థులు గాయపడ్డారు. వెంటనే స్పందించిన స్థానికులు విద్యార్థులను స్థానిక సంజీవని ఆసుపత్రికి తరలించి చికిత్స చేయించారు. వాహనంలో 14 మంది విద్యార్థులు ఆ సమయంలో ఉన్నారు. వాహనం చెరుకుపల్లి ప్రధాన రహదారిలో వెళుతుండగా ఒక్కసారిగా వాహనం కూలెంట్ ఆయిల్ ట్యాంకు పగిలింది. ప్రమాద విషయం తెలుసుకున్న విద్యార్థుల తల్లిదండ్రులు వైద్యశాలకు చేరుకున్నారు. సాధారణంగా ఎక్కువ దూరం ప్రయాణించే వాహనాలు ఇంజన్‌ను చల్లబర్చేందుకు ఉపయోగించే కూలంట్ ఆయిల్ ట్యాంకు ఒత్తిడికి గురై పేలినట్లు తెలుస్తోంది.

ఆయిల్ ట్యాంక్ పేలడంతో గాయపడిన విద్యార్థులు

ఫిట్ నెస్ సక్రమంగా లేని వాహనాలు

పాఠశాల వాహనాలు కండిషన్లో ఉండాల్సి ఉండగా యాజమాన్యాలు పాత వాటితో నెట్టుకొస్తున్నారు. దీంతో ఇటువంటి సంఘటనలు జరుగుతున్నాయని విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. ఇటీవల మండలంలో ఒక ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన బస్సు పూర్తిగా దగ్ధమైంది. ఇటువంటి ప్రమాదాలు జరుగుతున్నప్పటికీ రవాణా అధికారులు చర్యలు తీసుకున్నట్లుగా కనిపించడం లేదు. చిన్న చిన్న ప్రమాదాలు జరిగినప్పుడు పెద్ద ప్రమాదాలు జరగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని, పాఠశాల, కళాశాల వాహనాల స్థితిని పరిశీలించి యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

దగ్ధమవుతున్న చెత్త నుండి రహదారిని కమ్మేసిన పొగ

రహదారిని కమ్మేసిన పొగ

ప్రజాశక్తి - బాపట్ల

బాపట్ల, సూర్యలంక రహదారి మార్గంలో ముత్తాయపాలెం పంచాయతీకి చెందిన చెత్త సంపద సృష్టి కేంద్రం వద్ద చెత్తకు నిప్పంటుకుంది. రోడ్డు ప్రక్కన చెత్త దహనం అవుతూ ప్లాస్టిక్ వ్యర్థాలతో తగలబడుతున్న పొగ కాలుష్యం ఆ ప్రాంతాన్ని కమ్మేసింది. పంచాయతీ అధికారులు తక్షణమే చర్యలు తీసుకుని దహనం అవుతున్న చెత్త నుండి వెలువడుతున్న మంటలు ఆర్పాలని గ్రామస్తులు కోరుతున్నారు.

ఆటోను ఢీ కొట్టిన కారు

ఒకరు మృతి, ఐదుగురికి తీవ్రగాయాలు

ప్రజాశక్తి - సంతమాగులూరు

మండలంలోని పుట్టావారిపాలెం అడ్డ రోడ్డు సంతమాగులూరు గ్రామాల మధ్య నక్కలవాగు సమీపంలో గుంటూరు, కర్నూలు రహదారిపై సోమవారం కారు ఆటోను ఢీ కొట్టిన ప్రమాదంలో ఒకరు మృతి చెందారు. ఐదుగురుకి తీవ్ర గాయాలయ్యాయి. మండలంలోని సజ్జాపురం ఎస్సీ కాలనీకి చెందిన ఏడుగురు పల్నాడు జిల్లా శావల్యాపురం మండలం పోట్లూరు గ్రామానికి ఆటోలో వెళ్లారు. తిరిగి సజ్జాపురం ఆటోలో వెలుతుండగా మార్గమధ్యలో అడ్డరోడ్డు దాటిన తర్వాత నక్కల వాగు బ్రిడ్జి దగ్గర వినుకొండ వైపు నుండి నరసరావుపేట వెలుతున్న కారు అతివేగంగా ఆటోను ఢీకొంది. దీంతో ఆటో తిరగబడడంతో ఆటోలో ఉన్న ఎస్సీ కాలనీకి చెందిన నంబూరి దావీదు (62) అక్కడికక్కడే మృతి చెందాడు. అదే కాలనికి చెందిన దాసరి రోశయ్య, అనంతపురం కోటేసు, దాసరి బాబు, పత్తిపాటి పిచ్చిబాబు, పత్తిపాటి లాజర్‌కు గాయాలయ్యాయి. మృతుడు దావీదుకు ముగ్గురు పిల్లలున్నారు. భార్య ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందారు. గ్రామంలో కూలి పనులు చేసుకుని జీవిస్తున్నాడు. సంఘటనా స్థలాన్ని ఎస్ఐ పట్టాభిరామయ్య పరిశీలించారు. క్షతగాత్రులను, మృతదేహాన్ని నరసరావుపేట ప్రభుత్వ ఆసుపత్రి తరలించారు. ప్రమాదానికి కారణమైన కారును నరసరావుపేట వద్ద పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. కారు అతివేగంగా నడపడం వల్లే ప్రమాదం జరిగిందని పోలీసులు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

స్కూల్ బస్సు ఢీకొని వ్యక్తి మృతి

ప్రజాశక్తి - బాపట్ల

స్కూల్ బస్సు ఢీ కొని టివిఎస్ మోపెడ్‌పై వెళుతున్న వ్యక్తి మృతి చెందిన సంఘటన స్థానిక పాత బస్టాండ్ సెంటర్లో సోమవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం పట్టణంలోని డ్రైవర్స్ కాలనీలో నివాసం ఉంటున్న మరుప్రోలు ఏడుకొండలరెడ్డి (56) పాత బస్టాండ్ సెంటర్లో అతని అల్లుడు నాగ వెంకట భార్గవ్ నిర్వహిస్తున్న స్వీట్ షాపును తెరిచేందుకు టివిఎస్‌పై వస్తుండగా సెంటర్లో వెనుక నుంచి వస్తున్న స్కూల్ బస్సు ఢీ కొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. ఎస్ఐ రాంబాబు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టు మార్టం నమిత్తం స్థానిక ఏరియా వైద్యశాలకు తరలించారు. మృతి చెందిన ఏడుకొండలరెడ్డి అల్లుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

విద్యుత్ టవర్‌ను ఢీ కొన్న కారు

ప్రజాశక్తి - అద్దంకి

అతివేగంతో కారు నడుపుతూ మరో వాహనం అడ్డు రావడంతో రోడ్డు మార్జిన్‌లోని విద్యుత్తు టవర్‌ను ఢీ కొనడంతో కారు కొంత భాగం ధ్వంసంమైన ఘటన సోమవారం జరిగింది. స్థానిక రాజీవ్ కాలనీ సమీపంలో ప్రమాదం చోటు చేసుకుంది. కావలి నుండి టి నాగేశ్వరరావు, పాపమ్మ కారులో అతివేగంగా ప్రయాణిస్తున్న క్రమంలో ఒక్కసారిగా మరో కారు అడ్డు రావడంతో పక్కనే ఉన్న విద్యుత్తు టవర్‌ను కారు బలంగా ఢీ కొట్టింది. స్థానికులు వెంటనే 108కు సమాచారం అందించారు. ప్రయాణిస్తున్న వారికి ఎలాంటి గాయాలు తగలకపోవడంతో ఊపిరి పీల్చుకున్నారు. ఘటన స్థలాన్ని పోలీసులు పరిశీలించారు.

'ఒడా' మరింతగా ప్రగతి సాధించాలి

- కష్టపడి పనిచేసే వారికి కూటమిలో పదవులు
- ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల
- అట్టహాసంగా ఒడా ఛైర్మన్ రియాజ్ ప్రమాణ స్వీకారం

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ఛైర్మన్ షేక్ రియాజ్ ఆధ్వర్యంలో ఒంగోలు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ(ఒడా) మరింత ప్రగతి సాధించాలని ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధనరావు ఆకాంక్షించారు. ఒంగోలు ఏ1 కన్వెన్షన్ హాలులో ఒడా ఛైర్మన్ షేక్ రియాజ్ ప్రమాణస్వీకార కార్యక్రమం సోమవారం అట్టహాసంగా జరిగింది. ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి, జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు, జనసేన పార్టీకి చెందిన ఎమ్మెల్యేలు, రాష్ట్ర నాయకులు ఒంగోలు తరలివచ్చి.. ఒడా ఛైర్మన్ షేక్ రియాజ్‌కు అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి జనసేన పార్టీ నాయకులు, రవిశంకర్ గ్రూపు అధినేత కంది రవిశంకర్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల మాట్లాడుతూ జనసేన పార్టీ అధినేత పవన్‌కళ్యాణ్ అడుగుజాడలలో నడిచే వ్యక్తి షేక్ రియాజ్ అని తెలిపారు. అతను సోదరుడి వంటి వారని, 2024 ఎన్నికలలో ఏమీ ఆశించకుండా ఎన్నికలలో కూటమి గెలుపు కోసం అహర్నిశలూ కృషి చేశారన్నారు. ఒడా ఛైర్మన్ పదవి షేక్ రియాజ్‌కు ఇవ్వాలని కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకెళ్లామన్నారు. ఒంగోలు ఎంపీతో పాటు ఎమ్మెల్యేలు ఇందుకు మద్దతు తెలియజేశారన్నారు. కొందరు కులాలను రెచ్చగొట్టి సోషల్ మీడియాలో పోస్టులు పెట్టారని, ఎవరు పెట్టారో తనను తెలసన్నారు.

ఒడా ఛైర్మన్‌గా ప్రమాణస్వీకారం చేస్తున్న రియాజ్, మాట్లాడుతున్న ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల

ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ షేక్ రియాజ్‌కు గత 30 సంవత్సరాలుగా మాగుంట కుటుంబంతో సంబంధాలు ఉన్నాయన్నారు. ఆయనకు ఒడా ఛైర్మన్ పదవి కేటాయించటం సంతోషంగా ఉందన్నారు. కనిగిరి, గిద్దలూరు శాసనసభ్యులు ముక్కు ఉగ్రనరసింహారెడ్డి, ముత్తుముల అశోక్‌రెడ్డి మాట్లాడుతూ షేక్ రియాజ్ ఆధ్వర్యంలో ఒడా అభివృద్ధి చెందాలని, మంచి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టాలన్నారు. కాకినాడ జనసేన శాసనసభ్యులు పంతం నానాజీ, యలమంచిలి జనసేన శాసనసభ్యులు సుందరపు విజయ్‌కుమార్, నరసాపురం శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్ మాట్లాడుతూ జనసేన పార్టీలో ఉంటూ ఎన్ని కష్టాలకు ఓర్చిన షేక్ రియాజ్‌కు ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ ఉన్నత పదవిని కేటాయించటం సంతోషంగా ఉందన్నారు. ఆయన ఆధ్వర్యంలో 13 నియోజకవర్గాలు మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. 20 సూత్రాల అమలు కమిటీ ఛైర్మన్ లంకా దినకర్, ఒంగోలు మేయర్ గంగాడ సుజాత, దర్శి నియోజకవర్గ ఇన్‌చార్జి గొట్టిపాటి లక్ష్మి, క్రియేటివ్, కల్చరల్ మిషన్ ఛైర్‌పర్సన్ బోడపాటి తేజస్విని ప్రసంగించారు. కార్యక్రమంలో ఒడా వైస్‌ఛైర్మన్, జాయింట్ కలెక్టర్ ఆర్.గోపాలకృష్ణ, పిడిసిసి బ్యాంకు ఛైర్మన్ డాక్టర్ కె. సీతారామయ్య, ఎపి మెడికల్, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఛైర్మన్ చర్లపల్లి శ్రీనివాస్, గుంటూరు జనసేన ఇన్‌ఛార్జి గాదె వెంకటేశ్వరరావు, ఒంగోలు జనసేన నాయకులు కంది రవిశంకర్, జనసేన నాయకులు కిరణ్ రాయల్ కూటమి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

వినాయక చవితి మండపాలకు ఉచిత విద్యుత్: గొట్టిపాటి

వినాయక చవితి ఉత్సవాల కోసం రాష్ట్ర వ్యాప్తంగా ఏర్పాటు చేసిన మండపాలకు ఉచితంగా విద్యుత్ సరఫరా చేయనున్నట్టు రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తెలిపారు. మొత్తం 15 వేల ఉత్సవ మండపాలకు ఉచిత విద్యుత్ అందించేందుకు ప్రభుత్వం ప్రత్యేకంగా రూ.25 కోట్లు కేటాయించిందని వివరించారు. ప్రజల ఆధ్యాత్మిక కార్యక్రమాలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం ముందుగానే చర్యలు తీసుకుంటోందని తెలిపారు. ఒంగోలులో సోమవారం పర్యటించిన మంత్రి గొట్టిపాటి రవికుమార్.. ఒంగోలు అర్బన్ డెవలప్మెంట్ ఛైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన జనసేన ఉమ్మడి ప్రకాశం జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్‌తో సమావేశమయ్యారు. తొలుత ఒడా ఛైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన షేక్ రియాజ్‌ను ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఒడా పరిధిలోని 13 నియోజకవర్గాల అభివృద్ధికి సమగ్ర ప్రణాళికలు రూపొందించి అమలు చేయాలని సూచించారు. ప్రభుత్వ నిధుల విషయమై సహాయ సహకారాలు అందిస్తామని మంత్రి హామీ ఇచ్చారు.

మరికొద్ది నెలల్లో 'మార్కాపురం జిల్లా'

మంత్రులు స్వామి, గొట్టిపాటి

ప్రజాశక్తి-మార్కాపురం

మాట్లాడుతున్న గొట్టిపాటి

పశ్చిమ ప్రకాశం కేంద్రంగా మార్కాపురం జిల్లా ఆవిర్భావం ఎంతో దూరంలో లేదని, మరికొద్ది నెలల్లో సాకారం అవుతుందని రాష్ట్ర మంత్రులు డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి, గొట్టిపాటి రవికుమార్ చెప్పారు. మార్కాపురం వ్యవసాయ మార్కెట్ యార్డు ఆవరణలో వ్యవ సాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్‌గా మాలపాటి వెంకటరెడ్డి, మార్కాపురం, మిట్టమీదపల్లి పిఎ సిఎస్‌ల ఛైర్మన్‌లుగా జవ్వాజి రామాంజులరెడ్డి, గొలమారి నాసర్‌రెడ్డి ప్రమాణ స్వీకారోత్సవం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి అధ్యక్షతన సోమవారం రాత్రి జరిగింది. ముఖ్య అతిథులుగా మంత్రులు స్వామి, రవికుమార్ మాట్లాడారు. వెలి గొండ ప్రాజెక్టు పూర్తి చేసేందుకు రూ.3 వేల కోట్లు అవసరమని చెప్పారు. ఆర్థిక ఇబ్బం దులను లెక్క చేయకుండా వెలి గొండ పూర్తి చేస్తామన్నారు. మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి పట్టువదలని విక్రమార్కుడిలా మార్కాపురం జిల్లా కావాలని, వెలిగొండ ప్రాజెక్టు పూర్తి చేయాలని ఒత్తిడి చేయడం జరిగిందన్నారు. త్వరలో నిరుద్యోగ భృతి ఇవ్వబోతున్నామని చెప్పారు. ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డి మాట్లాడుతూ ఇటీవల ఢిల్లీ పర్యటనలో సిఎం చంద్ర బాబుతో ఉన్నామని చెప్పారు. మార్కాపురంలో జరిగే సమావేశంలో ఎలాగూ పాల్గొంటావు కదా.. మార్కాపురం జిల్లా ఇవ్వబోతున్నామని తన మాటగా చెప్పమని చంద్రబాబు కోరినట్లు చెప్పారు. సమావేశంలో మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణ రెడ్డి, మారిటోరియం ఛైర్మన్ దామచర్ల సత్య, ఎమ్మెల్యేలు దామచర్ల జనార్ధన్, బిఎన్ విజయ్‌కుమార్, డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి, ముత్తుముల అశోక్‌రెడ్డి, దర్శి టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి గొట్టిపాటి లక్ష్మి భర్త డాక్టర్ కడియాల లలిత్‌సాగర్, యర్రగొండ పాలెం టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు, జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జి ఇమ్మడి కాశీనాథ్, బిజెపి నేతలు పివి క్రిష్ణారావు, డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి మాట్లాడారు.